



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 31 ఆగస్టు 2025 పేజీలు 15


## విధులకు డుమ్మా..
# డాక్టర్ పై వేటు!

**అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శ్వేత సస్పెన్షన్**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేతపై వేటు పడింది. సెలవు తీసుకోకుండానే విధులకు డుమ్మా కొడుతున్న ఆమెను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశాల మేరకు జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ శ్వేత ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తరచూ గైర్హాజరు అవుతున్నారని ఫిర్యాదులు రావడంతో కలెక్టర్ ఈ నెల 26న అకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో డాక్టర్ శ్వేత విధుల్లో లేకపోవడాన్ని సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్, అక్కడి సిబ్బందిని ఆరా తీశారు. సిక్ లీవ్ లేదా ఎలాంటి సెలవు దరఖాస్తు లేకుండానే విధులకు హాజరుకాకపోవడం నిర్ధారణ కావడంతో కలెక్టర్ వెంటనే నివేదిక ఇవ్వాలని డీఎంఅండ్‌హెచ్‌వోను ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగా జిల్లా వైద్యారోగ్య శాఖ డాక్టర్ శ్వేతను సస్పెండ్ చేసింది. ఆమె స్థానంలో తాత్కాలికంగా డాక్టర్. శ్రీకాంత్‌ను నియమించారు.

# మహా గణనాథుడి ఆశీస్సులు దేశ ప్రజలందరిపై ఉండాలి

- బొజ్జ గణపయ్య మహా ప్రసాదాన్ని అందజేత
- బాలాపూర్ మహా గణనాథుడి సేవలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి , తెలంగాణ బిజెపి అగ్రనేతలు





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 30): తెలంగాణ రాష్ట్రంలోనే ఆ దేవదేవ ప్రసాదం ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ మహా గణనాథుని సేవా సన్నిధిలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తో పాటు బిజెపి అగ్ర నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుడిని శనివారం కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి, తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు సందర్శించి దర్శించుకున్నారు. ఆ విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ... మహా గణనాథ ఆశీస్సులు భారతదేశ ప్రజలందరిపై ఉండాలని, మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరింత శక్తి ప్రసాదించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించి బొజ్జ గణపయ్య మహా ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి ఆలే భాస్కర్, యువ మోర్చా జాతీయ నాయకుడు బద్దం మహిపాల్ రెడ్డితో పాటు బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉత్సవ సమితి నాయకులు, బడంగ్‌పేట్?మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, హిందూ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు. బాలాపూర్ గణనాథుడి దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా ఉత్సవ వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారిందినీ పలువురు అనుకున్నారు.

## అంకితభావంతో, మానవత కోణంలో అధికారులు పనిచేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** అంకిత భావంతో, మానవత్వ కోనంలో అధికారులు పని చేయా లని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

మిగతా 3లో




# అదనపు కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తా

**స్వాగతం పలికిన సివిల్ జడ్జ్ న్యాయవాదులు రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 30) : పట్టణంలో అదనపు కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తి కర్ణ కుమార్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జూనియర్ కోర్టు ప్రాంగణంలో ఆమ నగల్లు బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవర ణలో అభివృద్ధి పనులలో భాగంగా పలు కార్య క్ర మాలు నిర్వ హించారు. లయన్స్ క్లబ్ సహకారంతో

మిగతా 2లో

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

- జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి
- పదవి విరమణ పొందిన ఏఎస్పి మురళీధర్, ఎస్సై వీరన్నలను సన్మానించిన ఎస్పీ




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ & డీటీసీ ప్రిన్సిపాల్‌గా సుదీర్ఘకాలం పాటు జిల్లాకు సేవలు అందిస్తూ పదవీ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్ మరియు కోర్ట్ లైసానింగ్ ఆఫీసర్‌గా సేవలు అందిస్తూ శనివారం పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ బి. వీరన్నలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు.

మిగతా 3లో

## ఎంపిడిఓ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ గురించి అన్ని పార్టీల నాయకుల సూచనలు





జిల్లేడు– చౌదరి గూడెం మేజర్ న్యూస్:(ఆగస్టు:30): ఓటర్ల జాబితా సవరణ పై అవగాహన సదస్సు స్థానిక ఎం పి డి ఓ కార్యాలయంలో జరిగింది. ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, ఆయా గ్రామాల నాయకులు హాజరుయినారు. ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ఓటర్ల జాబితా ను తయారుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఓటర్ల జాబితా పై ఎవరికైనా ఇబ్బందులు ఉన్నచో మిరు మాకు ఈ సమావేశంలో తెలుపాలని అన్ని పార్టీల నేతల కు తెలిపారు. జిల్లేడు మాజీ సర్పంచ్ మిది గడ్డ బాబు రావు మాట్లాడుతూ ఈ ఓటర్ల జాబితా అంతా తప్పుల తడకగా ఉందని ఆయన అన్నారు. మా గ్రామములో ఇళ్లు ఒకచోట, ఓటర్లు మరో చోట ఉన్నాయని ఆయన సభ దృష్టికి తెచ్చారు. ఒక్కరి పేర్లు అదే గ్రామములోని రెండు మూడు వార్డులలో ఓటరు గా ప్రచురించారు అని బాబు రావు తెలిపారు. ఎం పి డి ఓ స్పందించి అలాంటి పొరబాటు ఉంటే సంబంధిత కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. అనంతరం మాజీ సర్పంచ్ కమ్మరి భూపాల చారి మాట్లాడుతూ మా పెద్ద ఏలికిచర్లలో కూడా 10 మంది కి పైగా నాలు గైదు వార్డులలో ఆ పదిమందికి పైగా ఓటర్లు గా నమోదు చేశారని, వాటిని వెంబడే తొలగించాలని ఎం పి డి ఓ ను కోరారు. ఒక వ్యక్తి ఎన్ని ఓట్లు వేయవచ్చునని సభ దృష్టికి తెచ్చారు. ఈ గ్రామంలో ఓటు కలిగివున్న వ్యక్తికి, హైదరాబాద్, ముంబయి లలో ఓటు కలిగివున్న రు. అలా రెండు మూడు ఓట్లు ఉన్నవారిని ఓటరు జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ ఎవరికైనా గ్రామంలో రెండు మూడు సార్లు జాబితాలో పేర్లు నమోదు అయితే సంబంధిత మి మి కార్యదర్శుల దృష్టికి తీసుకుని వెళ్లి ఆ ఓటర్ పేరు గ్రామంలో ఓకే దగ్గర ఉండేట్టు కార్యదర్శులు వాటిని వెంబడే తొలగించాలని వారికి ఆదేశాలు జారీచేశారు అని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. భూపాల్ చారి అడిగిన ప్రశ్నకు తహశీల్దార్ జగదీశ్వర్ గ్రామంలో ఓటు హక్కు కలిగిన వ్యక్తికి వివిధ నగరాలలో ఉన్నావని సభ దృష్టికి తెచ్చారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. మీకు అలాంటి వా రిని తొలగించాలని అభ్యంతరాలు ఉంటేఫాం.7 ఉంటుంది. ముందుగా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని, అయొక్క రిసిప్ట్ ను మా తహశీల్దారు కార్యాలయంలో ఇస్తే మేము అట్టి ఓటర్లను తొలగిస్తామని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సాయాధ్ అఫీజ్, బి ఎస్ పి అధ్యక్షుడు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, మాజీ సర్పంచ్ రాపోల్ బాల్ రాజు, ఎదిర వెంకటేశ్, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, ఎది ర రవి కుమార్, షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య, ఆయా గ్రామాల రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అదనపు కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తా



**మొదటిపేజీ తరువాయి...** కక్షిదారుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన 60 వేల లీటర్ల ఆర్వో వాటర్ ప్లాంట్, అదే విధంగా కర్మన్ ఘాట్ జీవన్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం తో పాటు, కోర్టు ప్రాంగణంలో క్యాంటీన్, జిరాక్స్ సెంటర్ ను ఆమనగల్లు కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప, సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండ్ కార్ యాదిలాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహానికి ప్రధాన న్యాయమూర్తి తో కలిసి న్యాయవాదులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్ ఆధ్వర్యంలో న్యాయవాదులతో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కోర్టు అభివృద్ధి కోసం పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తిని కోరారు. ఆమనగల్లులో అదనపు కోర్టు భవన నిర్మాణం, స్థల సేకరణ, అదనపు కోర్టును కేటాయించాలని ప్రధాన న్యాయమూర్తిని వారు కోరినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా కోర్టు ,సబ్ కోర్టులు, షాద్నగర్ పట్టణంలో కొనసాగుతున్నాయి, వాటి స్థానంలో జిల్లా కోర్టులను ఇబ్రహీంపట్నం, సబ్ కోర్టును మహేశ్వరానికి అనుసంధానం చేయాలని వివరించినట్లు వారు చెప్పారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని న్యాయమూర్తి హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి కొప్పు కృష్ణ, క్రీడా కార్యదర్శి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, మాజీ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, సీనియర్ న్యాయవాదులు నరేందర్ రెడ్డి, జమిల్ హైమద్, లక్ష్మణ రాజు, మల్లేష్, మధు గౌడ్, గణేష్ గౌడ్, మహేష్, శివకుమార్, శ్రీనివాస్, బిక్య నాయక్, సర్దార్ నాయక్, శ్రీశైలం, మురళి కృష్ణ, సూపరింటెండెంట్ మురళీధర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, కోర్టు సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యులు వర్ధన రాజు, దివ్య, వెంకటేష్, సుధా, వైద్య సిబ్బంది, శిల్ప, పావనకుమారి, పూజ, సుమత, సలోమి, పూజ, ధీర, ఎస్సైలు సీతారామరెడ్డి, శివశంకర్ వరప్రసాద్, పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.



## వినాయకుడితో పాటు బంగారు గొలుసు నిమజ్జనం, సహాయక చర్యలతో వెలికితీసిన అధికారులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 30) :వినాయకుడితో పాటు 5 తులాల బంగారు గొలుసును నిమజ్జనం చేసిన ఘటన తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువు వద్ద చోటు చేసుకుంది.హస్తినాపురానికి చెందిన గిరిజ ఇంట్లో నెలకొల్పిన వినాయకుడిని తుర్కయంజాల్ మాసాబ్ చెరువులో నిమజ్జనం చేశారు.అయితే ఆ వినాయకుడి మెడలో 5 లక్షల రూపాయలు విలువ చేసే 5 తులాల బంగారు గొలుసు ఉన్న విషయాన్ని మరిచి పొరపాటున నిమజ్జనం చేశారు.తక్షణమే గుర్తించిన ఆ కుటుంబ సభ్యులు నిమజ్జనం ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు సమాచారం అందించారు.వెంటనే సహాయ చర్యలు మొదలుపెట్టిన అధికారులు జేసీబీ సహాయంతో నిమజ్జనం చేసిన విగ్రహాలను బయటకు తీసి వినాయకుడి మెడలో ఉన్న 5 తులాల బంగారు గొలుసును వెలికి తీశారు.అనంతరం గొలుసును గిరిజన కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అధికారులకు గిరిజ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిమజ్జన సమయంలో ప్రజలు అందరూ సరైన జాగ్రత్తలు తీసుకోని విగ్రహలను నిమజ్జనం చేయాలని సూచించారు.

## కందుకూరులో 5 ప్రీ ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలు మంజూరు

### మండల విద్యాధికారి హెచ్.నర్సింహ వెల్లడి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 30): తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠ శాలలను మరింత బలోపేతం చేయడానికి ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా కందుకూరు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల మాధాపూర్, మాన్యగూడ, ప్రాథమిక పాఠశాలు జైత్వారం, ఉట్లపల్లి, లేమూరు లకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు అయినట్లు మండల విద్యాధికారి హెచ్. నర్సింహ శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క ప్రీప్రైమరీ పాఠశాలకు స్త్రీ ప్రైమరీ ఇంస్ట్రక్టర్ 10+2 అర్హత కలిగి ఉండాలని, ఒక ఆయాకు 7 తరగతి అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. నియామకం కొరకు స్థానిక మహిళల అభ్యర్థులు 30 వ తేది నుండి వచ్చే నెల 6 వ తేది వరకు మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎంఈవో తెలిపారు.

## మండలంలోని చెరువు, కుంటలను పరిశీలించిన అధికారులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): కడ్తాల్ మండల పరిధిలోని వివిధ చెరువు కుంటలను శనివారం మండల తహసీల్దార్ ముంతాజ్‌బేగం, ఇరిగేషన్ శాఖ డిఇఇ, ఏఇఇ, మండల సర్వేయర్లతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా చెరువు కుంటలు ఆక్రమణలకు గురవుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులతో స్థానిక కుమ్మరికుంట, దేవరచెరువు, గొర్లకుంటను అధికారులు పరిశీలించి ఆయా చెరువు కుంటల్లో ఎలాంటి భవన నిర్మాణాలు, కట్టడాలు లేనప్పటికి ఆయా చెరువు కుంటలకు సంబంధించి సమగ్రంగా సర్వే నిర్వహించాలని మండల సర్వేయర్లకు సూచించారు. అదేవిధంగా ఒక్కొక్క చెరువు కుంటను క్షుణ్ణంగా పరిశీలించి ఆక్రమణలకు గురికాకుండ పకడ్బందీ చర్యలు తీసుకుంటామని మండల తహసీల్దార్, ఇరిగేషన్‌శాఖ డిఇఇ, ఏఈఈలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఇరిగేషన్‌శాఖ ఏఇఇ మహేందర్‌రెడ్డి, డిఇఇ నరేందర్‌రెడ్డి, సర్వేయర్ సాయికాంత్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు , రైతులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మాజీ సర్పంచ్



మొయినాబాద్ మేజర్ న్యూస్. (ఆగస్టు 30 ) ఎన్నో సంవత్సరాలుగా మూడు గ్రామాల ప్రజలు ప్రయాణించాలంటేనే నరకయాత్ర అనుభవించామని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు పనులు ప్రారంభించి మూడు గ్రామాల ప్రజలకు విముక్తి కలిగిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తోల్కట్ట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు శుక్రవారం హైదరాబాద్ బీజాపూర్ రహదారి దగ్గర నుండి తోల్కట్ట వరకు 1.కోటి 20 లక్షల నిధులు కేటాయించారని మరో 2. కోట్ల 50 లక్షల రూపాయలు హేతుబార్పల్లి వరకు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి... ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారిని సన్మానించారు.
అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్ ఎస్ఐ ర్యాంక్ నుండి పోలీస్ డిపార్ట్మెంట్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించడం జరిగింది. ఇన్స్పెక్టర్, డీఎస్పీ మరియు అదనపు ఎస్పీగా పదోన్నతి పొందడం జరిగింది. 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ డిపార్ట్మెంట్‌కు సేవలు అందించడం జరిగింది. బి. వీరన్న పోలీస్ శాఖలో తన ప్రస్థానాన్ని ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభించారు. అంచెలంచెలు గా హెడ్ కానిస్టేబుల్‌గా, ఏ.ఎస్.ఐ.గా, ఆపై ఎస్ఐగా పదోన్నతులు పొంది, మొత్తం 41 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలు అందించారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడు తూ....., పదవీ విరమణ పొందుతున్న పి.వి. మురళీధర్ మరియు బి. వీరన్న పోలీస్ శాఖకు చేసిన సేవలను కొనియాడారు. వారి అంకితభావం, నిబద్ధత, మరియు నిజాయితీ యువ పోలీస్ అధికారులకు స్ఫూర్తి అని అన్నారు. పోలీసులంటే ప్రజలకు భరోసా కల్పించే విధంగా వారిద్దరూ తమ విధులు నిర్వహించారని తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారి జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందు తున్న అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్ మాట్లాడు తూ ....ఈ వీడ్కోలు సభను ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మరియు ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. తన 38 ఏళ్ల పోలీస్ ప్రస్థానంలో ఎంతో మంది సహచరుల సహకారం లభించిందని, ఈ ప్రయాణంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందు కు ఇది ఎంతగానో సహాయపడిందని చెప్పారు. పోలీస్ శాఖలో పనిచేయడం ఒక గౌరవం అని, ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన సర్వీసులో తాను చేసిన మంచి పనులను, తన సహచరులు అందించిన సహకారాన్ని గుర్తుచేసుకుంటూ, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందుతున్నా అదనపు ఎస్పీ శ్రీ పి.వి. మురళీధర్ & ఎస్ఐ బి. వీరన్న లకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి ,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్ గారు,ఏఓ జోతిర్మని,జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్, ఇతర పోలీస్ అధికారులు, డి.పి.ఓ. సిబ్బంది మరియు పదవీ విరమణ పొందుతున్నా వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో, మానవత కోణంలో అధికారులు పనిచేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

మొదటిపేజీ తరువాయి... శనివారం ప్రభుత్వ కళాశాలు, పాఠశాల భవనాల మరమ్మత్తు పనుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాల్ లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీ లోపు మరమత్తు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అనే ఉద్దేశంతో భవనాల మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు వేగవంతం కాకపోవడం గల కారణాలను కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు కళాశాలల్లో మరమ్మత్తు పనులతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భవనాల పైకప్పులో లీకేజీలు ఉన్నట్లయితే సత్వరమే మరమ్మతులు చేపట్టాలని అధికారుల సూచించారు. జిల్లాలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తులకు అంచనాలతో నివేదిక రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్ళినప్పుడు భవనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించి తదనుగుణంగా పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంబాపూర్‌లో శ్రాణ మాసం సమాప్తి

### – పాల్గొన్న భక్తులు, నాయకులు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 30)**: పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో శనివారం శ్రావణ మాసం సమాప్తిని గ్రామ పెద్దలు, భజన మండలి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో పూరోహితులచే ప్రత్యేక పూజలు చేశారు. నెల రోజుల పాటు భజనలు చేపట్టారు. శుక్రవారం రాత్రి భజన కార్యక్రమాలు చేసి శనివారం ఉదయం నుండి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలతో పాటు, ఆంజనేయ స్వామికి చంద్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. పరిసరాలల్లో దేవతలకు పూజలు చేశారు. గ్రామంలో ఆంజనేయ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. మంబాపూర్‌తో పాటు భక్తలు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు. ఆనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పమర్పించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంబాపూర్‌తో పాటు పలు గ్రామాల భక్తులు పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఆలయ కమిటి అధ్యక్షులు రాములు, ప్రసాద్‌గౌడ్, హర్షవర్ధన్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మండలంలో 40 వేల 828 మంది ఓటర్లు

### – ఎంపీడీఓ రతన్‌సింగ్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 30)**: పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీ వారిగ డ్రాఫ్ట్ ఓటరు లీస్టు మరియు డ్రాఫ్ పోలింగ్ స్టేషన్‌లపై వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీఓ రతన్‌సింగ్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలల్లో 308 పంచాయతి వార్డులు, 308 పోలింగ్ స్టేషన్‌లు ,మొత్తం 40వేల 828 ఓటర్లు, అందుల్లో పురుషులు –19, 804. స్త్రీలు –21024 ఉన్నారని ఎంపీడీఓ తెలియచేశారు. అభ్యాంతరాల కోసం ఈ నెల 28నుండి గ్రామ పంచాయతి కార్యాలయంలో అబ్యాంతరాలు నోటీఫ్ కేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. చివరి రోజు శనివారం నాటికి మొత్తం 66 అబ్యాంతరాలు వచ్చినట్లు ఎంపీడీఓ రతన్‌సింగ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, భాజపా నాయకులు హాజరయ్యారు.

# ఎస్‌టి హక్కులు ఎవరూ తీసివేయలేరు

- భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్ వ్యాఖ్యలకు గోర్ బంజారా హక్కుల సాధన సమితి సంఘం తీవ్ర వ్యతిరేకత
- సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 30)**: తెలంగాణలో ఎస్‌టి జాబితా నుంచి కొన్ని వర్గాలను తొలగించాలని భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్ చేసిన వ్యాఖ్యలకు గోర్ బంజారా హక్కుల సాధన సమితి సంఘం తీవ్రంగా స్పందించింది. బంజారాలను ఎస్‌టి జాబితా నుంచి తొలగించాలన్న డిమాండ్ పూర్తిగా అన్యాయం అప్రజాస్వామ్యమని సంఘం నాయకులు స్పష్టం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్ మాట్లాడుతూ... 1976లోనే కేంద్ర ప్రభుత్వం గిరిజనుల జీవన విధానం, వెనుకబాటుతనం, సామాజిక పరిస్థితులను బట్టి బంజారాలను ఎస్‌టి జాబితాలో చేర్చింది. ఇది చారిత్రకంగా సరైన నిర్ణయం. ఇప్పుడు దానిని ప్రశ్నించడం అంటే గిరిజన సమాజాన్ని మళ్లీ వెనుకకు నెట్టే ప్రయత్నమే అని పేర్కొన్నారు. అలాగే, వెనుకబడిన గిరిజనులకు ఇచ్చిన హక్కులను తీసివేయాలని డిమాండ్ చేయడం బంజారా సమాజాన్ని విభజించే ప్రయత్నం. భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్ వంటి నాయకులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలి తప్ప కలహాలు రేపకూడదు అని అన్నారు. ప్రభుత్వం తప్పుడు వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా ఎస్‌టి హక్కులను కాపాడకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి తండా సేవలాల్ కమిటీ సభ్యులు భారీ ఎత్తున ధర్నాలు చేస్తారని గోర్ బంజారా హక్కుల సాధన సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్ ఉపాధ్యక్షులు వీరేందర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ పాల్గొని సంఘానికి మద్దతు తెలిపారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులు తప్పనిసరిగా ఈ - కేవైసీ పూర్తి చేయాలి

- జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి
- సెప్టెంబర్ నెల రేషన్ పొందాలంటే పూర్తి చేయని 5.46 లక్షల మంది వెంటనే నమోదు చేసుకోవాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30)**:
జిల్లాలోని రేషన్ కార్డు లబ్ధిదారులు తమ వేలిముద్ర సహాయంతో తప్పనిసరిగా E-KYCపూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో శనివారం స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుదారులందరూ 100 శాతం నమోదు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,37,810 రేషన్ కార్డులలో 18,65,353 మంది లబ్ధిదారులు ఉండగా, ఇప్పటివరకు 13,19,111 మంది (70.72%) మాత్రమే E-KYC పూర్తిచేశారు. ఇంకా 5,46,242 మంది (29.28%) లబ్ధిదారులు నమోదు చేయా ల్సి ఉంది. "సెప్టెంబర్ నెల రేషన్ సరఫరా పొందడానికి మిగిలిన లబ్ధిదారులు తప్పనిసరిగా ఈ నెలలోనే తమ నివాస ప్రాంతానికి చెందిన రేషన్ షాపులో E-KYC పూర్తిచేయాలి. ఐదు సంవత్సరాలు పూర్తి కాని చిన్నారులకు ఈ ప్రక్రియ నుండి మినహాయింపు ఉంది. రేషన్ షాపు డీలర్లు తమ షాపులను తెరిచి ఉంచి, లబ్ధిదారులు సులభంగా E-KYC చేసుకునే విధంగా సహకరించాలి" అని పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

**TO WHOM SOEVER IT MAY CONCERN**

It is hereby informed to the General Public at large, that Mr.Thumma Arogya Reddy son of Rayapa Reddy Vice President of M/s Aarush Educational Society, R/o H.No. 3-8-442/1, Road No.2, Suryodaya Colony, LB Nagar, RR District, 2) Smt.Allam Prameela wife of late Sri A.Showreddy, Joint Secretary of M/s Aarush Educational Society, R/o G-1, Dream Homes, Rajashekar colony, Boduppal, Ranga Reddy Dist 3) Sri Thumma Karunakar Reddy son of Arogya Reddy, Executive Member of M/s Aarush Educational Society, R/o House No. 1-146/B, Srirama Enclave, Yemnampet, Ghatkesar, Medchal Malkajgiri District and 4)Smt.Thumma Shilpa Reddy wife of Sri T.Karunkar Reddy Executive Member of M/s Aarush Educational Society, R/o House No. 1-146/B, Sri Rama Enclave, Yemnampet, Ghatkesar Medchal Malkajgiri District, who were also the members of M/s Aarush Educational Society (erstwhile called as Geetanjali Educational Society) Regn. No. 1191/2002 dated 12.09.2002, situated at D.No.5-97, Rampally Village, Keesara Mandal, Ranga Reddy District, TG, on their own accord resigned to the said society M/s Aarush Educational Society (erstwhile called as Geetanjali Educational Society), and their Resignation was also confirmed by the said Society on 22.06.2025 and since then the said members have no more members or having any rights or claims over the said Society. The Resignation of the above four members are informed through this Publication.

Place: Hyderabad
Dated:31.08.2025

Sd/- Thumma Jagan Mohan Reddy
General Secretary

# విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలకు తుల్జాభవాని ఆలయం ముస్తాబు

★మహారాష్ట్ర పండరీపురంలో అమ్మ వారి విగ్రహాన్ని పరిశీలించిన ఆలయ నిర్మాణదాత, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్ తాండలో దాతలైన కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల ఆర్థిక సహకారంతో నిర్మితమవుతున్న తుల్జాభవానీ ఆలయం విగ్రహప్రతిష్టాపణోత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ మేరకు అమ్మవారి విగ్రహప్రతిష్టాపనకు అవసరమైన తుల్జాభవానీ మూలవిరాట్‌ను శనివారం మహారాష్ట్ర లోని పండరీపురంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి పరిశీలించినట్లు రాజీవ్‌నగర్ తాండ కాంగ్రెస్ నాయకులు మేరావత్ రమేష్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని తుల్జాభవాని మాత ఆలయాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని రమేష్‌నాయక్ వివరించారు. అనంతరం పండరీపురం చేరుకొని రాజీవ్‌నగర్ తాండలో ప్రతిష్టించనున్న తుల్జాభవానీ మాత విగ్రహ కొనుగోలుకు రుసుము చెల్లించినట్లు రమేష్‌నాయక్ తెలిపారు. ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ వెంట తనతో పాటు తాండనాయకులు మేరావత్ సంతోష్‌నాయక్ తదితరులు ఉన్నట్లు రమేష్‌నాయక్ వివరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయిందని రంగారెడ్డి జిల్లా ఎంఎస్‌పీ అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ ఆరోపించారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బక్కని రవి మాదగి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... 2 వేల ఉన్న పెన్షన్ 4 వేలకు పెంచుతామని,దివ్యాంగులకు 4 వేల నుండి 6 వేల రూపాయలు పెంచుతామన్న మాట ఏమైందని, 20 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి కూడా పెరగలేదని అన్నారు. భూములు ఉన్న వారికి రైతు భరోసా ఇచ్చారని, పేదకుంటుంబాలకు ఒక్క రూపాయి సాయం లేదని వారు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటనిలబెట్టు కోవాలని లేనిచో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

★సెప్టెంబర్ 8న కందుకూరులో మంద కృష్ణ మాదిగ రాక

ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ

:- పెన్షన్ దారులను ఏకం చేస్తూ వచ్చే నెల 8న ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదగి కందుకూరుకు వస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రతి గ్రామం నుండి వితంతువులు, వృద్దులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, అధిక పాల్గొని విజయవంతం చేయాలనిఇ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతనిధులు మస్కు బాబు, సాయిలు,పొట్ట కుమార్, మంద నర్సింహ,ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు గానుగుపేట జంగయ్య మాదగి,సీనియర్ నాయకులు వై.పాండు, మండల అధ్యక్షులు మల్లేపల్లి కృష్ణ, విహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాచారం జంగయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్, నాగార్జున, మహేశ్వరం అధ్యక్షులు ఎర్ర గణేష్, అందుగల కృష్ణ, ముచ్చర్ల నర్సింహ,పాపగల్ల జంగయ్య,రావులు,కత్తులవెంకటేష్, జి.వెంకటయ్య, డాక్టర్ జంగయ్య, నవీన్, మల్లేష్,అర్జున్, రాము,భిక్షపతి,నర్సింహ,బుషపోగు యాదయ్య, కంద పెద్ద నర్సింహ, అంజయ్య, బుషపోగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లను తొలగించాలి

## వివిధ రాజకీయ పార్టీల నాయకుల అభ్యంతరం



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 30) : ఇటీవల విడుదల గ్రామపంచాయతీలలో విడుదల చేసిన ఓటరు జాబితాలో ఉన్నటువంటి డబుల్ ఓటర్లను తొలగించాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడివో బాలశంకర్, ఎంపీవో ఉమారాణి ల అద్యక్షత వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు హజరై ఓటరు లిస్టులోని తప్పులను అధికారుల ముందుంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయా గ్రామాలలో వార్డుల వారిగా ఓటర్లు కాకుండా , అదే వార్డులోని యజమాని అతని భార్య , పిల్లల ఓట్లు వేరు వేరు వార్డులలో నమోదయ్యాయని పేర్కొన్నారు. అంతే కాకుండా నగరంలో ఉంటూ అక్కడ ఓటు కలిగి ఉండి, గ్రామాలో ఓటు నమోదు కలిగి ఉన్న వారిని గుర్తించి అటువంటి వారి ఓట్లను తొలగించాలని కోరారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలుంటే ఆయా పంచాయతీ కార్యదర్శులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో వనపర్తి బద్రినాద్ గుప్తా, నూతనగంటి శేఖర్ (బీఆర్ఎస్), రావుల జంగయ్య, కాళ్ల జంగయ్య (సీపీఎం) , కొంకణి విజయ్, వట్టి యాదయ్య (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

★ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం...

అనంతరం ఎంపీడీవో, ఎంపీవో 23 గ్రామపంచాయతీలకు చెందిన కార్యదర్శులతో సమావేశమై సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు చేసిన అభ్యంతరాలపై దృష్టి సారించి వెంటనే ఓటర్ లిస్టులను సవరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అభ్యంతరాలపై పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సూపరింటెండ్ అజీమ్, ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# గణనాధుడికి నరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు...



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 30): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని ఏర్పాటు చేసిన గణనాథులను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను అందరు కలిసి మెలసి చేసుకొవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశీస్సులు పొందాలని కొరారు. ఈ కార్యక్రమంలో మాజీ కో అప్షన్ మెంబర్ జె.సిద్దప్ప, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ వెంకటాచారి, మాజీ ఎం.పి.టీ.సి ఎం. రాఘవరెడ్డి, పోచమ్మకాలనీ అధ్యక్షులు, గుడి మల్కాపూర్ మార్కెట్‌కమిటి చైర్మన్ తలారి మల్లేష్, రామక్రిష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీరాములు, శైలజ, శ్రవణ్, గంగాధర్, మాజీ కో అప్షన్ మెంబర్ జయలక్ష్మీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పలు గణేష్ మండపాలు దర్శించుకున్న తలారి మల్లేష్..



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 30): మణికొండ మున్సిపల్‌లోని ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలో గణనాథున్ని గుడి మల్కాపూర్ మర్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామక్రిష్ణారెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

## -ఎస్సైలు సంతోష్‌రెడ్డి, తేజస్విని





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30) : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సైలు సంతోష్‌రెడ్డి, తేజస్విని అన్నారు. చేవెళ్లలో శనివారం కేజీఆర్ ఫంక్షన్‌హాల్‌లో శ్రీచైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ పార్టీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....పట్టుదల నిరంతర కృషితో మాత్రమే తమ లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. కష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రాఖ్యాతలు తీసుకురావాలన్నారు. క్రమశిక్షణలో మంచి ప్రణాళికలో భావి జీవితాలకు ఆనందంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో యువత దేశానికి ఎంతగానో అవసరం ఉందన్నారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను అభినందించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ అయ్యవారి గోపాలచారి, కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, కళాశాల డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, శ్రీకాంత్, రఘుపతిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

# పడకేసిన పారిశుధ్యం!

● ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ ఆగిపోవడంతో గ్రామాల్లో అసహనం



**మేడ్చల్ మేజర్ న్యూస్, ఆగస్టు 30:** గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, మౌలిక వసతులు మెరుగుపడతాయని కలలు కన్న ప్రజల ఆశలు కలలుగానే మిగిలిపోయాయి. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్పూర్, నూతనకల్, శ్రీరంగవరం, బండమాదారం, కోనాయిపల్లి, రావల్‌కోల్, రాజబొల్లారం, ఘనపూర్ గ్రామాల్లో చెత్త సేకరణ వాహనాలు రాకపోవడంతో ప్రజలు మునుపటి మాదిరిగానే ఎక్కడ పడితే అక్కడ చెత్త పారవేస్తున్నారు. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాప్తి చెందుతోంది. దాంతోపాటు దోమలు పెరిగి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల ఆరోగ్యంతో అధికారులు ఆటలాడుతున్నారు" అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ చెత్త సేకరణ ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని వాడకుండా, కొన్ని గ్రామాల్లో ప్రైవేటు వ్యక్తులకు చెత్త సేకరణ బాధ్యతలు అప్పగించారు. వారు తమ ఇష్టానుసారంగా ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని నివాసులు ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ పథకం స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారిపోతోందని ఆగ్రహం వ్యక్తమవుతోంది. "మున్సిపాలిటీలు ఉన్నా వాటికి తగిన నిధులు ప్రభుత్వం కేటాయించకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రతరం అవుతున్నాయి" అని ప్రజలు చెబుతున్నారు. అభివృద్ధి చెందాల్సిన గ్రామాలు వెనకడుగు వేస్తున్నాయని వారు విమర్శిస్తున్నారు.

ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్న మున్సిపాలిటీలలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల శానిటేషన్ విభాగం పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మున్సిపాలిటీ గడువు ముగిసినా ఎన్నికలు జరపకపోవడం విడ్డూరమని, తక్షణమే ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులకు అధికారాలు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**పార్టీల స్పందన :**



నూతనకల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్

"బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణకు అవసరమైన ట్రాక్టర్లు అందించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వాహనాలకు ఇంధన నిధులు ఇవ్వలేని స్థితిలో ఉంది. అధికారుల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపి ప్రజాప్రతినిధులకు బాధ్యతలు అప్పగించాలి" అని చిన్నోల భాస్కర్, బీఆర్ఎస్ నూతనకల్ అధ్యక్షుడు తెలిపారు.

# సమయపాలన పాటించండి విద్యాప్రమానాలు పెంచండి

● మర్పల్లి ఎంఇఓ.కె. అంజిలయ్య. ● సమయపాలన లేకుంటే చర్యలు. ● విద్యాశాఖపై కలెక్టర్ సిరియస్.

**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు30)**
విద్యాశాఖ పై జిల్లాకలెక్టర్ సిరియస్‌గా ఉన్నారని ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యాప్రమానాలు పెంపొందించాలనీ మర్పల్లి ఎంఇఓ అంజయ్య అన్నారు. యస్.యచ్‌ఁస్ శిక్షణ కార్యక్రమాన్ని.

మర్పల్లి కాంప్లెక్స్ పాఠశాలలో మర్పల్లి మండల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని శనివారం నిర్వయించా రు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడతూ విద్యాశాఖలో నిర్లక్ష్యపు ధోరనిని అలవరుస్తూన్నాపరనీ సమయ పాలన లేదు విద్యాప్రమానాలు అంతకంటేలేవని కనీసం విద్యాప్రమానాలు లేవని జిల్లాకలెక్టర ప్రతీక్‌జైన్ విద్యాశాఖపై మండిపడ్డారు. సెప్టెంబర్ నెలలో జిల్లాస్థాయి అధికారులు అకస్మిక తనిఖీలు చెయ్యవచ్చుననీప్రతి ఉపాధ్యాయుడు విధిగా సమయానికి పాఠశాలకు రావాలనీ విద్యార్థులపై ప్రత్యేకదృష్టి పెట్టాలనీవిద్యాప్రమానాలు పెంచాలనీ లేని పక్షంలో చర్యలు తప్పవని మంచిగా పనులు చేసి తనకు తమకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలనీ ఆయనకోరారు.

పాఠవాలలో ఉన్న విద్యార్తులకు ఆన్‌లైన్‌లో ఉన్న విద్యార్థులకు సరిచూపాలని ఆయన తెలిపారు. యూడైస్ ప్రకారమే అన్‌లైన్ చేయాలనీ ఆయన తెలిపారు. యూడైస్ ప్రకారం పాఠశాలలో ఉన్న వసతులు లేని వసతులను ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 30వరకు పొందుపర్చాలనీ ఆయన ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పీలు మల్లేశం,లక్షన్, వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గోన్నారుఅనంతరం సిరిపురం ప్రధానోపాధ్యాయులు లక్షన్‌రావు పదవి విరమన 31తో ముగియండంతో ఆదివారం కావడంతో ఆయనను శనివారం ఎంఇఓ,సిబంది శాలువలతో సన్మానించారు.



మాట్లాడతున్న ఎంఇఓ



# జుంటుపల్లి శ్రీ వీరఆంజనేయస్వామి శ్రావణమాసం సమప్తి సందర్భంగా ప్రత్యేక పూజలు

**ధూప దీప నైవేద్య అర్చకులు తమ్మలి అశోక్ ఆధ్వర్యంలో అన్నదానం**

**యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీవీరఆంజనేయస్వామి భజన మండలి సభ్యులు శ్రావణమాసం ముగింపు వినాయక ప్రతిష్టాపన సందర్భంగా శ్రీవీరఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం జుంటుపల్లి ధూప దీప నైవేద్య అర్చకులు తమ్మలి అశోక్ కుమార్ అధ్వారంలో అన్నదానం నిర్వహించారు,ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.శ్రీ వీరఆంజనేయస్వామి ఆలయంలో భక్తులతో కిటకిటలాడాయి ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ పూజలను అర్చకులు జుంటుపల్లి తమ్మలి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అర్చనలు,అభిషేకాలను శాస్త్రోక్తంగా స్వామివారికీ ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భజన మండలి సభ్యులు గ్రామస్తులు యువకులు తదితరులు తీర్థప్రసాదాల స్వీకరించారు.



## తాండూరు హిందూ ఉత్సవ సమితికి నాలుగు లక్షలకు పైగా విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి..

● విరాళాలు అందజేసిన ఎమ్మెల్యే సోదరుడు శ్రీనివాస్ రెడ్డి

● ధన్యవాదాలు చెప్పిన సమితి ప్రతినిధులు



**తాండూరు ,మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** వినాయక చవితి పండుగ వేడుకల సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర సమితి కి నాలుగు లక్షల రూపాయల ఒక్క వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ విరాళం డబ్బులను సమితి ప్రతినిధులకు శనివారం నాడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్.బి.ఓ. ఎల్. ప్యాక్టరీ అధినేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..... నేడు తాండూరులో జరిగే వినాయక నిమజ్జనం కార్యక్రమంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని అన్నారు. అందరు ప్రశాంతత పాటిస్తూ సమయానికి శోభ యాత్ర నిర్వహించాలి అని అన్నారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి, శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదములు చెప్పారు ఈ కార్యక్రమం హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సిములు,కోశాధికారి సంతోష్ మరియు సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ సర్వే ప్రక్రియను సక్రమంగా చేపట్టేందుకు ఖచ్చితమైన అవగాహన శిక్షణ పొందాలి...

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

● రెండవ విడత లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** భూ సర్వే ప్రక్రియను సక్రమంగా చేపట్టేందుకు ఖచ్చితమైన అవగాహనకై శిక్షణను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం మద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో ఆగస్టు 18 నుండి రెండవ విడత 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాల్సి ఉంటుందని దీనికి కచ్చితమైన శిక్షణను పొందాలని ఆయన తెలిపారు.రెండవ విడతలో వికారాబాద్ జిల్లాలో 107 మంది లైసెన్స్ సర్వేయర్లకు భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు గాను లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా శిక్షణ పొందాలని ఆయన సూచించారు. శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూములను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమంలో డిఆర్ఓ మంగీలాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డివిజన్ సర్వేయర్లు పాల్గొన్నారు.



# గుడి, బడి బాగుంటే గ్రామం బాగుంటుంది

▶▶ ఆలయ నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి ▶▶ కమర్షియల్ షట్టర్స్‌లను ప్రారంభించిన వైష్ణోయ్ గ్రూప్ చైర్మన్ ఎలిషాల రవి ప్రసాద్, డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):ప్రతి గ్రామంలో గుడి, బడి బాగుంటే ఆ గ్రామం బాగుంటుందని,మామిడిపల్లి గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆలయ నిర్వహణకు సహకరించాలని వైష్ణోయ్ గ్రూప్ చైర్మన్ ఎలిషాల రవి ప్రసాద్, డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డి అన్నారు. మామిడిపల్లి దాసాంజనేయ ఆలయం వద్ద వైష్ణోయ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్మించిన కమర్షియల్ షట్టర్స్ లను శనివారం వైష్ణోయ్ గ్రూప్ చైర్మన్ ఎలిషాల రవి ప్రసాద్, డైరెక్టర్ ఎడ్ల కృష్ణారెడ్డి ప్రారంభించారు. షట్టర్స్ లను వ్యాపార సముదాయలకు అద్దెకు ఇచ్చి, వాటి ద్వారా వచ్చే ఆదాయంతో మామిడిపల్లి దాసాంజనేయ స్వామి దేవాలయానికి శాశ్వత నిర్వహణ కలుగుతుందని, వాటి సంరక్షణను మామిడిపల్లి దేవాలయాల చైర్మన్ ఎడ్ల వాసుదేవా రెడ్డికి అప్పగించారు. ప్రారంభానికి ముందు దాసాంజనేయ స్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మామిడిపల్లి గ్రామంలోని ఆలయల నిర్వహణ కేవలం ఒకరి బాధ్యత కాదని, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్మించిన కమర్షియల్ షట్టర్ల



ద్వారా వచ్చే ఆదాయం దాసాంజనేయ స్వామి ఆలయంలో ధూప, దీప, నైవేద్యానికి, ఆలయ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు. మామిడిపల్లి గ్రామ అభివృద్ధి, దేవాలయాల నిర్వహణ కోసం కృషి చేస్తున్న వైష్ణోయ్ గ్రూప్ చైర్మన్ ఎలిషాల రవి ప్రసాద్, ఎడ్ల కృష్ణారెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించి, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్, కే నందీశ్వర్, వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, గణేష్ గౌడ్,లాల్ సతీష్ గౌడ్, ఈరంకి వేణు గౌడ్, విశ్వనాథ్ గౌడ్, ఎండి నయీమ్ అడ్వకేట్, ఆదిలా జంగయ్య, రంగనాథ్, విజేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరి కుటుంబానికి చేయూత



మహేశ్వరం, మేజర్ న్యూస్ (అగస్టు 30): తుమ్మలూర్ గ్రామానికి చెందిన నిదానకవి యాదగిరి మరణించారని తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్,రంగారెడ్డి జిల్లా కబడ్డి చైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి సానుభూతి తెలిపారు. శనివారం యాదగిరి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయాలను ఆర్థిక సహాయం అందిచారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మనమైన అంజయ్య,ఎండి మహబూబ్, ఏనుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి :మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30)గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిశ్రీ విజయ గణపతి దేవాలయం లో మాజీ కార్పొరేటర్ షాపూరం పుష్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు టింకు రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయించామని తెలిపారు. సుప్రసిద్ధమైన శ్రీ విజయ గణపతి దేవాలయం తమ డివిజన్ పరిధిలో ఉండడం ఎంతో అదృష్టమని వెల్లడించారు. కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి నారాయణ రావు, లక్ష్మీనారాయణ ,ఆవుల రవి కుమార్, మోహన్ రావు ,భాగ్యనగర్ కాలనీ అధ్యక్షుడు పి ఎస్ గోపాలా చారి, కాలనీ జనరల్ సెక్రటరీ విశ్వనాథం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 31 వరకు పంటల నమోదు కార్యక్రమం

▶▶ ఏఇఓలు క్షేత్రసందర్శన చేసి రైతులు సాగుచేసిన పంటల వివరాలు నమోదు చేస్తారు. ▶▶ పంటల నమోదుతోనే కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోలు చేస్తారు ▶▶ వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): రైతులు తాము సాగుచేసిన పంటల వివరాలను సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 31లోపు క్షేత్రపరి శీలనకు వచ్చే వ్యవసాయశాఖ అధి కారులు, వ్యవసాయ విస్థరణా ధికారులకు విధిగా తెలుపాలని మాడ్గుల మండల వ్యవ సాయా, దికారిణి అరుణకుమారి కోరారు. పంటల నమోదుతోనే ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఈ మేరకు పంటల నమోదు కార్యక్రమ వివరాలను శనివారం ఏఓ అరుణకుమారి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడిస్తూ మండలంలోని 7 వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని గ్రామాలు, తాండాలలో రైతులు సాగుచేసిన పంటల వివరాలను ఆయా క్లస్టర్ల ఏఇఓలు క్షేత్రపరిశీలన చేసి సర్వేనెంబర్ల వారిగా ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటుచేసే కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేందుకు వీలుతో పాటు ప్రభుత్వం ద్వారా రైతుభరోసా, ఇతర పథకాలకు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలు,తాండాల రైతులంతా సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 31 లోపు క్షేత్రపరిశీలనకు వచ్చే ఏఇఓలకు పంటల వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని ఏఓ అరుణకుమారి కోరారు.

# విఘ్నాలు తొలగి అభివృద్ధి జరగాలి

▶▶ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కెఎల్ఆర్ ▶▶ కందుకూరు, నేదునూరులో మండపాలలో వినాయక పూజలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 30): రాష్ట్రంలో విస్తారంగా కరుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వినాయకుని వేడుకున్నారు. శనివారం కందుకూరు మండల కేంద్రం, నేదునూరు, పలు గ్రామాలలో వినాయక మండపాలు దర్శించుకున్నారు. ఈసందర్భగా వరుణదేవుడు కరుణించాలని, రైతన్నలు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పూజకత్రువులో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలకడంతో పాటు, మండల నిర్వహకులు కెఎల్ఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఎనుగు జంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, సురేందర్, పుష్పదర్శన్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగం,సొసైటి డైరెక్టర్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్‌రెడ్డి,సరికొండ జగన్, యూత్ అధ్యక్షులు సౌదపు వెంకటేష్ గౌడ్, నాయకులు వినోద్ చారీ, గాదే కుమార్, సురేందర్‌రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్,బొక్క సంజీవరెడ్డి,మోటే రమేష్, పెరుమల్ల శేఖర్, నవీన్, జగదీష్,సంతోష్, మహేందర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాల చెరువులో గణేష్ నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు... కమిషనర్ నాగమణి

భక్తిశ్రద్ధలతో మూడు రోజున గణనాథుడు నిమజ్జనం





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 30): జిల్లెలగూడ మంత్రాల చెరువులో గణనాథుని నిమజ్జనోత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయని మీర్ పేట్ కమిషనర్ నాగమణి పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్ గూడ మంత్రాల చెరువులో గణనాథుని నిమజ్జనానికి ఏర్పాట్లను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ సంరెడ్డి నాగేందర్ రెడ్డి తోపాటు కమిషనర్ ఎ. నాగమణి సందర్శించి పరిశీలించారు. భక్తులు విగ్రహాలను సురక్షితంగా చెరువులో నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ అధికారులు అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగమణి మాట్లాడుతూ... గతంలో కన్నా నేటికీ ఎంతో మెరుగు ఉందన్నారు. ప్రత్యేక లైటింగ్, భద్రత సిబ్బంది, త్రాగునీటి సౌకర్యం, వైద్య బృందం, పార్కింగ్ ఏర్పాట్లు చేశామని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం చేసుకునేలా కట్టదిట్టమైన చర్యలు చేపట్టినట్టు ఆమె తెలిపారు. భక్తులు శాంతియుతంగా సాంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేసి గణేష్ ని ఆశీస్సులు పొందాలని మున్సిపల్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోటాపిక్ సిఐ, మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లంబాడిలపై అసత్య ప్రచారం చేస్తే సహించేదిలేదు

● లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగోవింద్ నాయక్



**దోమ, మేజర్‌న్యూస్(ఆగస్టు 30):** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని పాలసీతాళికరణ కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి బంజారా సంఘాల ఆధ్వర్యంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండే ఈ దేశ ములనివాసులు భారత దేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందినము, 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారు, 1931లో నిజాం రాజులు చేపట్టిన కులగణనలో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారు 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయశభల ఆమోదంతో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ - 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారు అయితే ఒకే రాష్టంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సమత్సరాలు గిరిజన జాబితాలో చేర్చకపోవడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ లంబాడిలను ఘోరమైన అన్యాయం చేసింది అని అన్నారు,1969 కే చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నెత్రు త్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభ ల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ నినీ 108 నీజ1976)తేదీ :సెప్టెంబర్ 19, 1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో క్రమ సంఖ్య 29 గలో చేర్చారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తాను గద్దెనెక్కనని అనేక సభలలో ప్రకటించారు.

కానీ 2017లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకున్నారు. తేదీ 24/07/2025 నా వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు.ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా..? దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడిలకు సమాధానం చెప్పాలన్నారు. దీనిపై బి ఆర్ ఎస్, బీజేపీ ల వైఖరి కూడా ఎటువైపో..? సమాధానం చెప్పాలి అని అన్నారు ఈ కార్యక్రంలో బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థపాక అధ్యక్షులు వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు వీరేందర్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, పరిగి తాలూకా అధ్యక్షులు అంగోత్ సేవ్యా నాయక్, కుల్కచర్ల మండల ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు శంకర్ నాయక్, చందు నాయక్, దోమ మండల ఎల్ హెచ్ పి ఎస్ నాయకులుసేవ్యా నాయక్ మూడవత్ రవీందర్ నాయక్, పాండు నాయక్, చందర్ నాయక్, బాలు నాయక్, ఆకాష్, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం - యంనం పేట రహదారి పనులపై ఉన్నతాధికారుల పరిశీలన

● మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి విజ్ఞప్తి మేరకు స్పందించిన మున్సిపల్ శాఖ - కాంట్రాక్టర్‌పై అదనపు ఒత్తిడి, భద్రతా చర్యలకు హామీ



**కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,30):** నాగారం-యంనం పేట రహదారి అభివృద్ధి పనులను శనివారం మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం సీనియర్ అధికారులు, హెచ్ఆర్డీసీఎల్ ప్రతినిధులు కలిసి పరిశీలించారు.ఈ పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇలంబరతి ఐఏఎస్ సూచనలే కారణం. ఇంజినీర్-ఇన్-చీఫ్‌కి రెండు రోజుల్లో సమీక్ష జరిపి నివేదిక సమర్పించాలంటూ ఆదేశించడంతో, అధికారులు స్థలానికి వెళ్లి పనుల ప్రగతి, ప్రమాదకర పాయింట్ల వద్ద భద్రతా చర్యలు, ఆలస్యానికి గల కారణాలను విశ్లేషించారు.



అ ది, కా ం ల ం వా ట్లా డ ు తూ ,.. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని, అదనపు యంత్రాంగం, మానవ వనరులు సమకూర్చాలని కాంట్రాక్టర్‌కి ఆదేశాలు జారీ చేశామని వెల్లడించారు. అంతవరకు ప్రమాదాలు జరగకుండా తక్షణ భద్రతా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ,.. "అధికారుల పరిశీలనతో ప్రభుత్వం సమస్యను సీరియస్‌గా తీసుకున్నట్లు ప్రజలకు నమ్మకం కలిగింది. అయితే ప్రజలు కోరేది వేగంగా పనులు పూర్తి చేయడం. మేము కూడా పర్యవేక్షణ కొనసాగిస్తాం," అని అన్నారు.ఈ పరిశీలనలో ఎస్ఇ శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని ఆశీర్వాదాలతో సమిష్టి తత్వం బలపడాలి : గాలి సంపత్ యాదవ్

**దమ్మాయిగూడ ప్రగతి నగర్‌లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం**



**కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,30):** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రగతి నగర్ కాలనీలో గణనాధుని నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా నాయకుడు గాలి సంపత్ యాదవ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వినాయక చవితి పర్వదినం నుండి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల్లో మత సామరస్యం, దైవభక్తి, సమిష్టి తత్వం మరింత బలపడాలని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖశాంతులు నిండాలని, ప్రతి మంచి కార్యం విజయవంతం కావాలని విఘ్నేశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నాను. ప్రజల లక్ష్యాలకు ఎటువంటి విఘ్నమూ కలగకుండా గణపయ్య ఆశీస్సులు ఉండాలి" అని అన్నారు.అనంతరం ఆయన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. అనంతరం కాలనీవాసులు గాలి సంపత్ యాదవ్‌కు నూతన డైరీని బహూకరించి సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులందరికీ శుభాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ పెద్దలు కృష్ణ కిషోర్, నరసింహారెడ్డి, గంగానాయక్ (ఈసిఐఎల్ బీఎమ్మెస్ ఉపాధ్యక్షులు), సంగారెడ్డి, దమ్మాయిగూడ బీజేపీ ఉపాధ్యక్షుడు బిలకంటి ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ, కాలనీవాసులు చిటుకుల నరసింహా రెడ్డి, కృష్ణ కిషోర్, వెంకట్ ప్రసాద్, సంతోష్, విశ్వనాథ్, అగస్త్య ప్రైమస్ అపార్ట్మెంట్ మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి



కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి శ్రేణులు.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు30):** స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్ చౌహాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, పేర్కొన్నారు. శనివారం ఇప్పాయిపల్లి, రాంపూర్ గ్రామ పంచాయతీలో స్థానిక ఎన్నికల సన్నాహక కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ గ్రామాన స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, స్థానిక సంస్థల కో కన్వీనర్ గాదె మల్లేష్, సీనియర్ నాయకులు మంచమోని రామకృష్ణ, కొత్త వెంకట్రాములు, మెరుగు రాజయ్య, గాదె రామయ్య, చెక్కల లక్ష్మయ్య, చెరువుముందలి బాల కృష్ణయ్య, రాంపూర్ యాదయ్య, వడ్డే చెన్నప్ప, మలె వెంకటయ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్కులో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పిఆర్టియు మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి**



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు30):** సెప్టెంబర్ 1న పిఆర్టియు ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే సిపిఎస్ ధర్నాను విజయవంతం చేయాలి అని కుల్కచర్ల పిఆర్టియు మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజు,గౌరవ అధ్యక్షులు నర్సింలు గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...2004 నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు కనీస పెన్షన్ కూడా రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంలో పిఆర్టియు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మండలంలోని ఉపాధ్యాయులందరూ సోమవారం నిర్వహించే సిపిఎస్ ధర్నా కార్యక్రమానికి తప్పకుండా తరలిరావాలని కోరారు.

# జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల స్థాయి ఉపాధ్యాయుల మేళ

**టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ ప్రదర్శన**




**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 30)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ప్రాథమిక పాఠశాల ఉ పా ధ్యా య ు ల టీయల్ఎం మేళా నిర్వహించారు.ఈ మేళాలో పాఠశాల ఉపాధ్యాయులు వివిధ అంశాలపై చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు మేలాను తిలకించారు.ఈ కార్యక్రమాన్ని యాలాల విద్యాధికారి రమేష్ ప్రారభించారు.ఈ సందర్బంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. అన్ని అంశాల్లో గెలుపొందిన విజేతలు జిల్లా టీయల్ఎం మేళాలో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్రామేశ్వర్ మహిపాల్ రెడ్డి, పగిడ్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య,యాలాల బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ,ఆర్పీలు పరమేష్,ప్రభాకర్ చారీ,కృష్ణారెడ్డి, రాములు,లాలు, శేఖర్,బాలకృష్ణ,మండల వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి ఎస్బిఐ బ్యాంకులో దోపిడీకి యత్నం...

● మాస్కేసుకుని బ్యాంకులో చొరబాటు ● సీసీ కెమెరాలో దొంగ దృశ్యాలు నమోదు ● బషీరాబాద్ ఎస్బిఐ బ్యాంకులో కలకలం ● ముమ్మర దర్యాప్తులో పోలీసులు






**బషీరాబాద్,మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** అర్ధరాత్రి ఓ దొంగా ముఖానికి మాస్కు వేసుకుని దర్జాగా బ్యాంకులోకి చొరబడ్డాడు. అందరు నిద్రిస్తున్నవేళ బ్యాంకులోకి ప్రవేశించాడు. సీసీ కెమెరాలతో దొంగ కదలికలు నమోదయ్యాయి. శనివారం ఉదయం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన బషీరాబాద్ మండల కేంద్రంలో కలకలం రేపింది. బషీరాబాద్ మండల కేంద్రంలో ఎస్బిఐ శాఖ బ్యాంకు కొనసాగుతోంది. ప్రతిరోజూ ఈ బ్యాంకులో లావాదేవీలు జరుగుతాయి. శుక్రవారం బ్యాంకు సమయం తరువాత అధికారులు, సిబ్బంది బ్యాంకును మూసి వెళ్లిపోయారు. శనివారం ఉదయం వచ్చి చూసేసరికి బ్యాంకు గేటు, తులుపు ధ్వంసమై ఉండడాన్ని గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బ్యాంకు సీసీ కెమెరాలు పరిశీలింగా ఓ గుర్తుతెలియని వ్యక్తి ముఖానికి మాస్కు వేసుకుని లోపలికి చొరబడిన దృశ్యాలు కనిపించాయి. వెంటనే క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. అయితే బ్యాంకులో కొత్త మేనేజర్ కొన్ని రోజుల క్రితమే విధుల్లోకి వచ్చారని తెలిపారు. బ్యాంకులో సుమారు రూ. 20లక్షల వరకు నగదు, విలువైన డాక్యుమెంట్లు ఉన్నాయని తెలిపారు. కాని దొంగతానికి వచ్చింది.. ఎవరు.. ఏం తీసుకెళ్లాడు అనే వివరాలు తెలియరాలేదు. పూర్తి విచారణ తరువాత వివరాలు వెల్లడిస్తామని బషీరాబాద్ ఎస్ఐ నూమన్ అలీ తెలిపారు. ఈ సంఘటన బషీరాబాద్‌లో కలకలం రేపింది.

# దేవాలయ ఖాళీ స్థలం లీజు కోసం బహిరంగ వేలం



**కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు30):** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయ ఖాళీ స్థలం లీజు కోసం శనివారం దేవాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన 11 మంది దేవాలయ ఖాళీ స్థలం కోసం డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. దేవాలయ ఖాళీ స్థలంలో 100 గజాల చొప్పున ఒక్కో షటర్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి నెల అద్దెగా 1200 రూపాయలు చెల్లించాలని దేవస్థాన అధికారులు తెలిపారు. 11 మందికి మూడు సంవత్సరాల పాటు ఖాళీ స్థలం లీజుకు ఇవ్వడం జరిగిందని దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా ఇన్స్‌పెక్టర్ మోహన్‌రెడ్డి తెలిపారు. దేవాలయ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, దేవాలయ భూములను, స్థలాలను ఎవరు ఆక్రమించుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఈవోలు నర్సయ్య, శ్రీనివాస శర్మ, దేవస్థాన కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, మాజీ ఎంపిటీసీ కావలి యాదయ్య, వివిధ పార్టీల నాయకులు కందుకంల రాములు గౌడ్, కొమరబండ శ్రీశైలం, జి సుదర్శన్ గౌడ్, జి నరేందర్ గౌడ్, మధు, నరేందర్, కె ప్రవీణ్, ఎం యాదయ్య, గణేష్, ఆర్ శేఖర్, ఆశన్నోల్ల అంజయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సేవలో క్రమశిక్షణ, శిక్షణలో నైపుణ్యం - డాక్టర్ శోభా రాణి

● 25 ఏళ్ల విశిష్ట సేవల అనంతరం పదవీ విరమణ
● ఘన సన్మానం చేసిన డాక్టర్ సీ. ఉమా గౌరి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):**"వైద్య రంగంలో క్రమశిక్షణ, శిక్షణ – ఈ రెండు అంశాలే సేవలో నిలకడ, విజయానికి పునాది" అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి అన్నారు. మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓగా పనిచేసి 25 ఏళ్ల విశిష్ట సేవల అనంతరం పదవీ విరమణ చేసిన డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణిని ఆమె ఘనంగా సన్మానించారు.శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన వీడ్కోలు సభలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా గౌరి, శోభా రాణి దంపతులకు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్.ఉమా గౌరి మాట్లాడుతూ – సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా ప్రారంభించి డిప్యూటీ డీఎంహెచ్ఓ హోదా వరకు ఎదగడం శోభా రాణి కష్టపడి సాధించిన ఫలితం అన్నారు. దాదాపు ప్రతి వైద్యాధికారి, నర్సింగ్ సిబ్బంది ఆమె శిక్షణలో భాగం అయ్యారని, "సేవలో ప్రామాణికతకు ఆదర్శం"గా నిలిచారని అన్నారు.ఆమె సాధించిన గౌరవాలు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉత్తమ వైద్య అధికారి అవార్డు, రూ.50 వేల నగదు బహుమతి, అలాగే ఉత్తమ డిప్యూటీ డీఎంహెచ్ఓ అవార్డు రెండుసార్లు అందుకున్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఉమా గౌరి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కీసర డివిజన్ డాక్టర్ సత్యవతి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ గీత, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ వినోద్, డాక్టర్ కౌశిక్, ఆఫీస్ సూపరింటెండెంట్ మొహమ్మద్ సలీమ్, మంజులా రెడ్డి (ఎన్‌హెచ్ఎం) తదితరులు పాల్గొన్నారు.




## జూనియర్ కళాశాల మరమ్మతు పనులను చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్‌కు సూచించారు. శనివారం కొడంగల్‌లో పర్యటించిన కలెక్టర్ వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. జూనియర్ కళాశాల భవనం, మూత్రశాలల మరమ్మతు పనులతో పాటు కంప్యూటర్ గదికి ఎర్తింగ్ పనులను చేపట్టాలని సూచించారు. అదే విధంగా తరగతి గదుల్లో లీకేజీలు, విరిగిపోయిన తలుపులు, కిటీకీలకు సంబంధించిన పనులను చేపట్టాలన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కలెక్టర్ వెంబడి తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ ఉన్నారు.

## పాపిరెడ్డిగూడలో ఆవుల షెడ్డుకు చెక్కు పంపిణి



**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30):** కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామానికి చెందిన రైతు కాటికె హనుమంతుకు ఎన్ఆర్ఈజీఎస్ నుంచి ఆవుల షెడ్డుకు మంజూరైన చెక్కును శనివారం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి పంపిణి చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన 63 వేల చెక్కును అందుకున్న రైతు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అబ్బి సుందరయ్య, రాఘవేందర్, కృష్ణారెడ్డి, శేఖర్, యాదయ్య, శంకర్, కాటికె శేఖర్, ఉత్తరాశిపల్లి శంకర్, రాంచంద్రయ్యలు పాల్గొన్నారు.

## హబీబ్స్ సెలూన్ ప్రారంభం.....



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 30)**ః మణికొండ మున్సిపల్‌లోని మణికొండ మర్రిచెట్టు వద్ద విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హబీబ్స్ సెలూన్‌నును శనివారం గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరామ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, గంగాధర్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 30)**ః పేద కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ ,దోమ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన దోమ మల్లయ్య ఉదయం అనారోగ్యంతో అకాల మరణం చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించి, అన్ని విధాలుగా అండగా ఉంటామన్ని కుటుంబానికీ భరోసా ఇవ్వడం జరిగింది.గ్రామంలో ఎవ్వరికి కూడా ఎమన్నా ఆపద వస్తే ముందుండి ఆదుకుంటామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామా కాంగ్రెస్ పార్టీ పెద్దలు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం...

## డీఈఓ రేణుకాదేవి

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా విద్యాధికారి రేణుకా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు కనీస అర్హత ఇంటర్ లేదా సమానమైన అర్హతను కలిగి ఉండాలన్నారు. శిశు విద్య లేదా ప్రైమరీ టీచింగ్ లో అర్హత కలిగిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.
ఆయా పోస్టులకు కనీస అర్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఎంపికైన వారికి గౌరవ వేతనం ఒక విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించబడుతుందని మరియు జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఎంపికైన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్కు తప్పనిసరిగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోబోయే అభ్యర్థులు కచ్చితంగా ఆ గ్రామానికి చెందిన అభ్యర్థులై ఉండాలని వారు నివాస ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని ఆమె తెలిపారు.

దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 9 వరకు సమర్పించాలని ఆమె తెలిపారు.

ఇన్స్ట్రక్టర్కు ఇంటర్మీడియట్, ఆయాకు ఏడవ తరగతి విద్య అర్హత జతపరచాలని , వయస్సు 18సం నుంచి 44 సంవత్సరాలలోపు ఉండాలని ఆమె తెలిపారు.
ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. బాస్వాపూర్
2. నవాండ్గి
3. డామార్చెడ్
4. సాలిమ్డాపూర్
5. కనుమకల్వ
6. తక్రియ నాయక్ తాండ,
7. డోర్నల్,
8 ఇలాబాద్ టాండా,
9. ఐనాపూర్,
10. అల్లాపూర్,
11. పోల్కాంపల్లి
12. గౌరారం,
13. నాజ్ ఖాన్ పల్లి,
14. ఎ.కె. తాండ
15. అన్నాసాగర్,
16. గాకరామేడి పల్లి,
17. కట్టెపహాడ్ తాండ,
18. మల్లికార్జునాగిరి,
19. పిల్లిగండ్లా
20. షాపూర్,



21. చక్రాంపల్లి
22. లచ్చినాయక్ తాండా,
23. ఎంకేపల్లి,
24. కేశవపల్లి,
25. రంగపూర్
26. ఖుద్వాండపూర్
27. రావులపల్లి,
28. మల్లెమోనిగూడ,
29. సయ్యద్ మాల్కాపూర్
30. వోగిపూర్
31. చెంగ్పూర్
32. సాంగెంఖుర్దు
33. చెన్నరం పాఠశాలల్లో ఖాళీగా ఉన్నట్లు డీఈవో ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు..

## మండల వ్యవసాయ అధికారి వీరస్వామి

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు30):**
ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి వీరస్వామి అన్నారు. శనివారం మండలంలోని ఎరువుల డీలర్ల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టం ప్రకారం డీలర్ల పై చర్యలు తీసుకొని వారి లైసెన్స్ రద్దు చేయడం జరిగిందని హెచ్చరించారు. ఎరువులతో పాటు వేరే గుళికల మందులు లింక్ చేసి అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటివి చేస్తే కూడా వారి లైసెన్స్లు రద్దు చేసి చట్ట ప్రకారం చర్యతీసుకోబడుతుంది అని డీలర్లని హెచ్చరించడం జరిగినది. ఎరువు, మందులు అమ్మిన వెంటనే రైతులకి తగు రసీదులు అందజేయాలని చెప్పారు.ఎరువుల షాపులను సందర్శించినప్పుడు అందుబాటులో వున్న రైతులతో మాట్లాడి రెండు రోజుల్లో మండలానికి సరిపడా యూరియా వస్తోంది కాబట్టి రైతులు అవసరానికి తగినట్లు వాడుకోవాలి అని చెప్పడం జరిగినది. నానో యూరియా వాడకం పెంచి గుళికలు రూపంలో ఉన్న యూరియా వాడకం తగ్గించడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని, నత్రజని పోషకాల నష్టాన్ని అరికట్టడం జరుగుతుంది అని, మొక్కకు నేరుగా నత్రజని మూలకం ఆకుల పైనే అందించి పత్రహరితాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పి అవగాహన కగిలించడం జరిగినది. ఒక ఎకరానికి 500 మిల్లి లీటర్ల నానో యూరియా సరిపోతుంది. దానికి 225 రూపాయలు మాత్రమే సరిపోతుంది అని, ఇది ఒక సంచి యూరియా తో సమానం అని వివరించడం జరిగినది. డీలర్లు ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లైతే తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు.



**ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి.**

# ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు..



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (ఆగస్టు30):** ప్రజా పాలనలోనే గ్రామాలలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దశలవారీగా జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్లు అంగడి బజార్ 13 వ వార్డ్ లో ఎండీ మున్ని బేగం ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనందం, డైరెక్టర్ టీ రాంచెంద్రయ్య, మాజీ సర్పంచ్ కడుమూరి బాల్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,రాంరెడ్డి, భైరం లక్ష్మి, లింగం గారి రాములు, గుడిసె అంజిలయ్య, భైరం భీమయ్య, యాదయ్య, పాషా, అజామ్, పాల్గొనడం జరిగింది.

# నేడు తాండూరులో జరిగే వివిధ కార్యక్రమాలల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- వినాయక నిమజ్జనంలో పాల్గొననున్న బుయ్యని



**తాండూరు మేజర్ న్యూస్(ఆగస్ట్ 30):** తాండూరు టౌన్ తోపాటు ఈ సెగ్మెంట్ లోని వివిధ చోట్ల జరిగే కార్యక్రమాలల్లో నేడు ఆదివారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొననున్నారు. ముందుగా తాండూరు మండలం జింగూర్తి గ్రామ ప్రాంతంలో ఉన్న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ గురుకుల ఆవరణలో నూతన హాస్టల్ భవనం ను ప్రారంభోత్సవం చేయనున్నారు.అలాగే మధ్యాహ్నం ప్రాంతంలో తాండూరు టౌన్ లో జరిగే వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమాలల్లో ప్రజా ప్రతినిధులు,పార్టీ నేతలు,తదితరులు పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు శనివారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కీసర 108 అంబులెన్స్ను తనిఖీ

## చేసిన జిల్లా అధికారి : తిరుపతి



**కీసర, మేజర్ న్యూస్,(ఆగస్టు 30):** కీసర ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని 108 వాహనాన్ని మేడ్చల్ జిల్లా 108 కో ఆర్డినేటర్ తిరుపతి అకస్మిక తనిఖీ చేసారు. కీసర అంబులెన్స్ ద్వార ప్రజలకు అందుతున్న అత్యవసర సేవలపై అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్లో ఉన్న వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరును తెలుసుకు న్నారు. ఆక్సీజన్ ఎమర్జెన్సీ మందులు అందుబాటు లో ఉన్నాయి లేవా అని పరిశీలించారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు, మరియు క్షత గాత్రులకు అందుతున్న సేవలపై ఆయన అరా తీశారు. కీసర అంబులెన్స్ లో అన్ని వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని వాటి పనితీరు కూడా సక్రమంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కీసర 108 సిబ్బంది ఈ.ఏం.టి చిత్రం రవి పైలట్ రాంబాబులు పాల్గొన్నారు.

# ఇందోల్లో డబుల్ ఓట్లను తొలగించాలి

- అధికారులను కోరిన గ్రామ యువకుడు అనంత్ రెడ్డి
- గతంలో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపణ



కోట్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30): మండల పరిధిలోని ఇందోల్ గ్రామంలో డబుల్ ఓట్లను తొలగించాలని కోరుతూ గ్రామ యువకులు అనంత్ రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తమ గ్రామంలో కొంతమంది మహిళలు, పురుషుల ఓట్లు తమ గ్రామంలో వారు పలస వెళ్లిన ప్రాంతాల్లో కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఇట్టి విషయంపై గత సంవత్సరం నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డిఓ, స్థానిక తాసిల్దార్కు విన్నవించిన కూడా వారి ఓట్లను తొలగించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు వారికి నోటీసులు అందజేసి ఎక్కడో ఒకచోట ఓట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆరోగ్యం జాగ్రత్త.... ప్రజా క్షేత్రంలోకి త్వరగా రండి



**బషీరాబాద్ మేజర్ న్యూస్ ఆగస్టు 30):** ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరగా కోలుకొని, ప్రజా క్షేత్రంలోకి వచ్చి మీ అమూల్య సేవలు అందివ్వాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పి నర్సిరెడ్డి ఆకాంక్షించారు. ఈరోజు బషీరాబాద్ మండలం పరిధిలోని క్యాద్గిరా మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య ఇటీవల గుండెకు సంబంధించిన స్టెంట్ వేయడం జరిగింది విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు మీ సేవలు ఎంతో ముఖ్యమని మీరు త్వరగా భగవంతుని కృపాకటాక్షాలతో కోలుకొని తిరిగి మళ్లీ ప్రజా సేవకు పునరంకితం అవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వీరితోపాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతయ్య రంగారెడ్డి మాజీ ఎంపీటీసీ శరణప్ప గోపాల్ రెడ్డి భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకుల సమీక్ష సమావేశం

## 28 గ్రామ పంచాయతీలలో మార్పులకు అభ్యంతరాలు ▶▶ ఎంపీడీవో సరిత వెల్లడి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 30): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు 28 న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేసింది. 30 వ తేది వరకు వార్డుల వారిగా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని తెలిపారు. శనివారం ఎంపీడీవో సరిత అధ్యక్షతన నిర్వహించిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమావేశానికి తాహసీల్దార్ గోపాల్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీలో భౌగోళికంగా వార్డు వారిగా విభజించడం జరిగిందని,ఏమైనా అభ్యంతరాలు ఉంటే శనివారం సాయత్రం 5 గంటల వరకు లిఖితపూర్వకంగా రాసిన దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.మండలంలోని 35 గ్రామ పంచాయతీలకు గాను 28 గ్రామ పంచాయతీలలో వార్డుల్లో మార్పులు చేయడానికి అభ్యంతరాలు వచ్చినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. స్వీకరించిన దరఖాస్తులను జిల్లా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలోఎంపీవో గీత, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అత్త సూధిని పారిజాతమ్మకు తీవ్ర అస్వస్థత

### త్వరగా కోలుకోవాలని పెద్దమాడ్గుల స్వయంభూశివాలయంలో రేవంత్ మిత్రమండలి పూజలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అత్త, అభ్యుదయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి సతీమణి సూధిని పారిజాతమ్మ గతకొన్నిరోజులుగా తీవ్ర అస్వస్థతకు గురై హైద్రాబాద్ మాదాపూర్ హైటెక్ సిటిలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆరోగ్యం త్వరగా కుదుటపడి కోలుకోవాలని ఆకాంక్షిస్తూ శనివారం మాడ్గుల స్వయంభూ శివాలయంలో రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదెమోని చంద్రశేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ధ్వజస్థంభం ఎదుట 116 కొబ్బరికాయలు సమర్పించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మె బీరయ్య, , సూధిని అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంలో ఘనాటే రాజుకు సన్మానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ పోచమ్మ దేవాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సామాజిక సంఘకర్త ఘనాటే రాజు. ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ ఆలయ నిర్వాహకులు మాధవి, సౌజన్య, సరళ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. గణపతి నవరాత్రుల సందర్భంగా శ్రీ పోచమ్మ ఆలయ ఆవరణలో ప్రతిష్టించిన గణనాథుని దర్శించుకున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని కోరారు.

## వరిచేనులో పడి వ్యక్తి మృతి



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): కేశంపేట మండలం చింతకుంటపల్లిలో శనివారం ఉదయం కమ్మం చంద్రయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు వరిచేనులో పడి మృతి చెందినట్లు సిఐ నరహరి తెలిపారు. సిఐ కథనం ప్రకారం చంద్రయ్య నిరంతరం తాగుడుకు బానిసై తిరుగుతుండేవాడని, తాగిన మైకంలో శనివారం చింతకుంటపల్లి వట్టెల కుమార్ వ్యవసాయ పొలంలోని వరిచేనులో ప్రమాదవశాత్తు బోర్లపడి మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉండగా వారు గత 10 సంవత్సరాల నుంచి వేరుగా ఉంటున్నారు. చంద్రయ్య మృతదేహాన్ని గమనించిన గ్రామస్తులు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడు చంద్రయ్య మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.

## ఫ్రీ-ప్రైమరి ఇన్స్‌ట్రక్టర్ పోస్టు కోసం దరఖాస్తుల ఆహ్వానం

కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు30): సమగ్ర శిక్ష పథకం లో భాగంగా 2025-26 విద్యా సంవత్సరానికి కొందుర్గు మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ పాఠశాలలో ఫ్రీ-ప్రైమరీ విభాగం ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకోసం రెండు పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు కొందుర్గు మండల విద్యాశాఖ అధికారిణి గాయత్రిదేవి శనివారం తెలిపారు. పాఠశాలకు ఒక ఫ్రీ-ప్రైమరి ఇన్స్‌ట్రక్టర్, ఒక ఆయా పోస్టులు మంజూరు అయ్యాయని,ఫ్రీ-ప్రైమరి ఇన్స్‌ట్రక్టర్ పోస్టు కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందినవారు (చిన్న పిల్లల విద్యలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యం ఉంటుంది), ఆయా పోస్టు కోసం 7వ తరగతి చదివిన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల్లోపు ఉన్న వారు దరఖాస్తులను చేసుకొవాలని తెలిపారు. రిజర్వేషన్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయస్సులో సడలింపు ఉంటుందని, దరఖాస్తులను శనివారం నుంచి సెప్టెంబర్ ఆరో తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యర్థుల ఎంపిక మండల స్థాయి కమిటి ద్వారా జరుగుతుందని వివరించారు.

## గండిపేట్ మండలంలో రెండు ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించనున్న రాష్ట్ర ప్రభుత్వం

గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30) అందరికీ మరింత నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం గండిపేట్ మండలంలో రెండు ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించనున్నదని గండిపేట్ మండల విద్యాధికారి సునీల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని మండలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గండిపేట మండలంలో రెండు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించబోతున్నామని తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతులలో చేరడానికి 4 లేక 5 సం వయస్సుఉన్నటువంటి విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశం పొందడానికి అర్హులు అని వెల్లడించారు. ఈ తరగతులలో విద్యార్థులకు విద్య బోధనలు అందించడానికి ప్రతి పాఠశాలలో ఒక ప్రీ ప్రైమరీ ఇన్స్టక్టర్ విద్యా అర్హతలు(10'2) మరియు ఒక ఆయా (7 వ తరగతి) ఇద్దరికీ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు.వారి నియామకం కొరకు స్థానిక మహిళ అభ్యర్థులు అయి ఉండాలి. ఎవరైనా ఈ ఉద్యోగం చేయాలనుకునేవారు తేదీ 30-08-2025 నుండి తేదీ 06-09-205 వరకు కిస్మత్పూర్ లోని గండిపేట్ మండల విద్యా వనరుల కేంద్రంలో స్వీకరించబడునని తెలిపారు.

## సమస్యలపై పోరాటం చేస్తే అరెస్ట్ చేయడం దారుణం

★సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్




కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం దారుణమని మండల సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆరోపించారు. శనివారం అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని ముందుస్తు హౌజ్ అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ...పేదల ఇండ్లు, భూములు, కార్మికులు,కర్షకుల కోసం సీపీఎం పార్టీ పోరాటం చేస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.అరెస్టులతో ఉద్యమాలు అపలేరని హెచ్చరించారు.

## ఓటరు లిస్టులో సవరణలపై నాయకులకు అవగాహన



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): కేశంపేట మండలంలోని గ్రామాల్లో ఇటీవల ఏర్పాటు చేసిన ముసాయిదా ఓటరు లిస్టులో సవరణలు, మార్పులపై రాజకీయ పార్టీల నాయకులకు శనివారం ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య అవగాహన కల్పించారు. మండలంలోని 29 గ్రామాల్లో 260 వార్డులలో 36,967 మంది ఓటర్లు ఉన్నారని, ఓటరు లిస్టులో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఉన్న గ్రామాల్లో అధికారులకు తెలపాలని నాయకులకు కిష్టయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఆజంఅలీ, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో అధిక లాభాలు -ఏడీఏ సురేష్‌బాబు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30) : రైతులు ప్రస్తుత పరిస్థితుల్లో పంటల సాగులో నానో యూరియా వాడితే అధిక లాభాలు పొందవచ్చని ఏడీఏ సురేష్‌బాబు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... నానో యూరియా సాధారణ యూరియా కంటే సమర్థవంతంగా వినియోగమై దిగుబడి పెరుగుతుందన్నారు. పర్యావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. నానో యూరియా వాడడం వల్ల తక్కువ ఖర్చుతో పాటు నేలసారాన్ని కాపాడుతుందన్నారు. నానో యూరియా ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

## హిమగిరి నగర్ కాలనీ అధ్యక్షుడు నగ్మా సింగ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరి నగర్ కాలనీ సచిన్ రెసిడెన్సీలో శనివారం కాలనీ అధ్యక్షుడు నగ్మాల్ సింగ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచిన్ రెసిడెన్సి నివాసులు , జై మాతా ది యూత్ అసోసియేషన్ సభ్యులు అంకం గోపాల్ నేత, దాన్ గట్ల అరుణ్ కుమార్, రోహిత్ రాజ్, యోగేంధర్, సాయికుమార్ గౌడ్, కౌశిక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా నియమితులైన బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ కు శంషాబాద్ విమానాశ్రయంలో పుష్ప గుచ్చం అందజేసి, స్వాగతం పలికిన ప్రముఖ న్యాయ వాది ఎండీ నయీమ్.



# స్వాతిని హత్య చేసిన నరరూప రాక్షసునికి వెంటనే ఉరిశిక్ష విధించాలి...

- బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్



**వికారాబాద్, మేజర్ న్యూస్ ( ఆగస్టు 30):** నిందితుడు మహేందర్ రెడ్డిని ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా కేసును విచారణ జరిపించి అతడికి ఉరి శిక్ష విధించాలని బీసీ సంఘం రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడాలో ఇటీవల స్వాతి యాదవ్ ను అదే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి అనే నరరూప రాక్షసుడు ప్రేమ పేరుతో ఆమెకు మాయమాటలు చెప్పి లొంగపరచుకొని రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని ఈనెల 23వ తేదీన తల,కాళ్లు,చేతులు నరికి అతి గోరంగా హత్య చేసి మూసిలో పడవేసాడు.ఈ విషయమై బిసి ఐక్యవేదిక తరపున, వికారాబాద్ జిల్లా నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నరహంతకుడికి ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి ఉరిశిక్ష పడేంత వరకూ బీసీ ఐక్య వేదిక కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉంటుందని ఆయన అన్నారు. వీరితోపాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, గొర్రెల మేకల పెంపకం దారుల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, పూడూరు మండల్ మాజీ ఎంపీపీ మల్లేష్,బీసీ సంఘం జిల్లా కన్వీనర్ శంకర్ యాదవ్, దేవనోనిగూడెం మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, సిరిగాయిపల్లి మాజీ సర్పంచ్ వెంకట దాసు,వికారాబాద్ బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం యాదవ్,బీసీ సంఘం ధారూర్ మండల కన్వీనర్ సుధాకర్ యాదవ్,బీసీ సంఘం వికారాబాద్ మండల కన్వీనర్ యాదగిరి యాదవ్,సంపత్ యాదవ్, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల డీలర్ల షాపులను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు

**దోమ,మేజర్‌న్యూస్ (ఆగస్టు30)ః** దోమ మండల కేంద్రంలోని ఎరువుల డీలర్ల షాపులను తనిఖీ చేయడం జరిగిదది. ఎరువులను అధిక ధరలకు అమ్మినట్లైతే ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం డీలర్ల పై చర్యలు తీసుకొని వారి లైసెన్స్ రద్దు చేయబడుతుంది అని హెచ్చరించడం జరిగినది. ఎరువులతో పాటు వేరే గుళికల మందులు లింక్ చేసి అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటివి చేస్తే కూడా వారి లైసెన్స్‌లు రద్దు చేసి చట్ట ప్రకారం చర్యతీసుకోబడుతుంది అని డీలర్లని హెచ్చరించడం జరిగినది. ఎరువు, మందులు అమ్మిన వెంటనే రైతులకి తగు రసీదులు అందజేయాలని చెప్పడం జరిగినది.ఎరువుల షాపులను సందర్శించినప్పుడు అందుబాటులో వున్న రైతులతో మాట్లాడి రెండు రోజుల్లో మండలానికి సరిపడా యూరియా వస్తోంది కాబట్టి రైతులు అవసరానికి తగినట్లు వాడుకోవాలి అని చెప్పడం జరిగినది. నానో యూరియా వాడకం పెంచి గుళికలు రూపంలో ఉన్న యూరియా వాడకం తగ్గించడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని, నత్రజని పోషకాల నష్టాన్ని అరికట్టడం జరుగుతుంది అని, మొక్కకు నేరుగా నత్రజని మూలకం ఆకుల పైనే అందించి పత్రహరితాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పి అవగాహన కగిలించడం జరిగినది. ఒక ఎకరానికి 500 మిల్లి లీటర్ల ఎ ా ఎ ో య ుూ రి య ా సరిపోత ుంది. దానికి 225 ర ూ పా య ులు వ ా త్ర వే ు సరిపోత ుంది అని, ఇది ఒక ` ఎ ం చి యూరియా తో సమానం అని వివరించడం జరిగినది. డీలర్లు ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లైతే తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని వివరించడం జరిగినది. దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు తెలియజేశారు.




## కీసర పాఠశాల రహదారి పక్కన ప్రమాదకర గోడ

- ఆర్య వైశ్యుల పురాతన భవనం గోడలో మొలిచిన చెట్టు వేరు
- విద్యార్థులు, స్థానికులకు ప్రమాదం



కీసర,మేజర్ న్యూస్(ఆగష్టు,30):కీసర ప్రభుత్వ పాఠశాల సమీపంలోని కాలనీ రహదారి పక్కన ఉన్న ఆర్య వైశ్యుల పురాతన భవనం గోడలో రాయి చెట్టు మొలిచింది. చెట్టు వేర్లు గోడలోకి చొరబడి గోడ బలహీనపడటంతో ఎప్పుడైనా కూలిపోవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మాజీ వార్డు సభ్యులు బలిజోనీ బావి కృష్ణారెడ్డి శనివారం మాట్లాడుతూ, “ఈ గోడ ప్రక్కన రోజూ పాఠశాల విద్యార్థులు, స్థానికులు రాకపోకలు చేస్తున్నారు. గోడ కూలిపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. అసలే వర్షాకాలం కావున అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. మున్సిపల్ కమిషనర్ దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలి,” అని విజ్ఞప్తి చేశారు.

## ఘననాథుడి పూజలో దోమ మండల తహసీల్దార్ గోవిందమ్మ



**దోమ,మేజర్ న్యూస్ (ఆగస్టు 30)ః** దోమ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనిలో కొలువు దీరిన బొజ్జ గణపయ్య పూజ, హోమ కార్యక్రమంలో దోమ మండల తహసీల్దార్ గోవిందమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోవిందమ్మ మాట్లాడుతూ కాలనీ వాసులు ఎక తాటిపై ఉండి అతి తక్కువ సమయంలో శాశ్వతంగా వినాయక షెడ్డు నిర్మించడం హర్శించదగ్గ విషయమన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాలనీ వాసులు తహసీల్ సిబ్బందిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయాబ్ తహసీల్దార్ నర్సిములు, ఆర్ఐలు సుదర్శన్, రాంచందర్ రావ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఈడిగి రమేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, అర్చకులు గౌరారం రాఘవేందర్ రావ్,ఈజిఎస్ సిబ్బంది, సిఎస్‌సి నిర్వాహకులు చంద్రశేఖర్ గౌడ్,బోయిని వెంకటయ్య, చాకలి రాఘవేందర్,గొడుగు రమేష్,వెంకట్ రాములు,వీరన్న, శ్రీనివాస్, బిచ్చయ్య, సుజాత, భాగ్య, బసమ్మ,సుజాత, జ్యోతి, మాధవి, జయమ్మ, అలవేలు, భారతమ్మ, మంజుల, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వినాయకుడి లడ్డును రూ.80 వేలకు వేలం పాటలో దక్కించుకున్న రెవెన్యూ సిబ్బంది....



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):**
కలెక్టరేట్లో వివిధ శాఖల సిబ్బంది లడ్డు వేలం పాటలో పాల్గొన్నారు. రెవెన్యూ సిబ్బంది 80 వేలకు లడ్డును కైవసం చేసుకున్నారు. లడ్డు వేలం అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి సమక్షంలో జరిగింది. ఇందులో వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...

- మానవత్వం చాటుకున్న పిఏసిఎస్ వైస్ చైర్మన్
- సాయం అందించిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 30):**
మృతుని కుటుంబానికి బషీరాబాద్ మండల నేతలు ఆర్థిక సాయం అందించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీకి చెందిన భరత్ మృతి చెందాడు. శనివారం ఈ విషయం తెలుసుకున్న నవద్గీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మహారాజ్ కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. మృతుని అంత్యక్రియల కోసం రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. మృతుడి కుటుంబానికి అంత్యక్రియలకు చెరో రూ.5వేలు ప్రకటించారు. ఈ సాయంను స్థానిక నేతలు మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, శ్రవణ్, డా. నర్సింలు, యాదు, రియాజ్, శేఖర్, బోనప్ప, షేక్ శభాష్, తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఐఎన్టీయూసీ నేత

## ఎర్ర విజయ్ రావు ఆగ్రహం

- ఆటో డ్రైవర్లు, జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని డిమాండ్



**మేడ్చల్, ఆగస్టు 30 (మేజర్ న్యూస్):**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిపై ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ మేడ్చల్ పట్టణ అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, మేడ్చల్ పట్టణంలో అర్హులైన ఆటో డ్రైవర్లు, వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మల్లారెడ్డి, మేడ్చల్‌కు డిగ్రీ కాలేజ్ మంజూరు చేయడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. మండలంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. ఆటో డ్రైవర్లకు, జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరుచేసే దిశగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఎండీ ఇస్మాయిల్, ఖలీల్, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో బాగంగా వేద విద్య పాఠశాలలు చాలా అవసరము

## వేద పాఠశాల అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారం





తలకొండపల్లి మేజర్‌న్యూస్ (ఆగస్టు 30) : ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో వేద పాఠశాలను కాపాడుకోవడం చాలా వసరమని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సుకింరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గోన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ ధర్మకర్త, వేద పాఠశాల ఫౌండర్ వెంకటేశ్వర శర్మ రాఘవేందర్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాలను సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సందర్శించి వేద పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా 3లక్షల రూపాయలతో గ్రానైట్ వర్క్ పూర్తి చేస్తానని తెలియజేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో బాగంగావేద విద్యా పాఠశాలలను ఏర్పాటు చేసుకోవండం చాలా అవసరమని వాటి పునర్నిర్మాణాలు మన బాధ్యత అని అయన అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో గొప్ప గొప్ప దేవాలయాలను పునర్నిర్మాణాలు చేస్తు వాటి అభివృద్ధికి సహాయ సాకారాలు అందజేస్తు ధర్మ రక్షణకు కృషిచేస్తున్న రాఘవేందర్‌రెడ్డి చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఉన్నత పదవులు చేపట్టాలని ఆలయ ధర్మకర్త, వేద విద్య పాఠశాల ఫౌండర్ వెంకటేశ్వర శర్మ స్వామి వారిని కోరడం జరిగింది. అనంతరం గ్రామంలోని రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ వెకటేశ్వర శర్మ, గ్రామస్తులు పోచయ్య, కృష్ణయ్య, నరసింహ, మల్లయ్య, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, కృష్ణయ్య, అశోక్, శ్రీను, సిద్దు, వీరయ్య, మల్లయ్య, శ్రీనివాస్, బాలయ్య, చంద్రయ్య, నవీన్, శివ, రాజేష్, లక్ష్మయ్య, దశరథం, తదితరులు పాల్గోన్నారు.

# బైక్‌ను ఢీకొట్టిన కారు – ఇద్దరికి గాయాలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌ను కారు ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు గాయాలకు గురైనట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన ప్రసాద్, రాజేష్‌లు కడ్తాల్ మండలం బటర్‌ఫ్లైసిటిలో పెయింటింగ్ పని నిమిత్తం బైక్ పై వెళ్ళి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో హైద్రాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై శ్రీశైలం వైపు వెళ్తున్న కారు ప్రసాద్, రాజేష్‌లు ప్రయాణిస్తున్న బైక్‌ను వేగంగా వచ్చి ఢీకొట్టడంతో వారు గాయపడ్డట్లు సి.ఐ వివరించారు. ఈమేరకు క్షతగాత్రులను వెంటనే 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి ఘటనస్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలు తెలుసుకోవడం జరిగిందని సి.ఐ గంగాధర్ తెలిపారు.

# నూతన తహసీల్దార్‌కు నాయకుల సన్మానం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30) : గతంలో మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిచిన నాగార్జున అక్రమార్జనే ధ్యేయంగా లంచం తీసుకుంటు ఏసిబి అధికారులు పట్టుబడటంతో నూతన తహసీల్దార్ కె రమేష్ బాధ్యతలు చేపట్టడం జరిగింది. శనివారం మండలానికి చెందిన పలువురు నాయకులు తహసీల్దార్ రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేవారు. ఈ కార్యక్రమంలో గణేష్ గుప్త, కెంచ రమేష్, నర్సింహ్మాగౌడ్, పాత్లావత్ దాసు, తిరుపతిగౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# జూనియర కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే...

## ★బడంగ్ పేటలో న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు







బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 30):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల గార్డెన్స్ కార్యాలయ మందిరంలో న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో "మాస్టర్స్ కన్‌ఫ్లూయెన్స్ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఉత్సాహభరితంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన ప్రసంగాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ఎందరో ముఖ్య అతిథులు హాజరయ్యారు.ముఖ్య అతిథుల సందేశాలుప్రముఖ విద్యావేత్త జి. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు మొబైల్‌ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించి చదువుపై దృష్టి సారించాలని సూచించారు.డాక్టర్ పార్థ సారధి మాట్లాడుతూ..విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి లక్ష్యసాధనలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇన్‌స్పెక్టర్ వి. ప్రదీప్ కుమార్ వివరిస్తూ.. ఆన్‌లైన్ ఆటలు, బెట్టింగ్ ప్రకటనలు, పాక్సో కేసులపై అవగాహన కల్పించారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానం వల్ల విద్యార్థులపై పడుతున్న ప్రభావాలను వివరించారు. ప్రతి విద్యార్థి విద్యార్థులకు జేఈఈ, నీట్, ఈఏపీసెట్ వంటి పోటీ పరీక్షల్లో రాణించి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, ఎంబీబీఎస్ ల్లో సీట్లు వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు విద్యా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. సీ ఏ ఫౌండేషన్‌లో విజయం సాధించిన వారికి కూడా అవార్డులు అందించారు. రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలువిద్యార్థుల నృత్యాలు, పాటలు, నాటికలు కార్యక్రమానికి మరింత అందాన్ని చేకూర్చాయి. ప్రత్యేక అతిథులుకళాశాల ఛైర్మన్ డాక్టర్ జగన్మోహన్ రావు, కార్యదర్శి డాక్టర్ పాండు రమావత్, డైరెక్టర్లు నాగేంద్ర, లగపతి, బాలాజీ, పిన్స్ పాల్స్ శ్రీనివాసరెడ్డి, నవనీత, విభాగాధిపతులు శ్రీధర్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో వేడుక విజయవంతంగా ముగిసింది కొనియాడారు.

# మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షురాలుగా కాలూరి మంజుల కార్యదర్శిగా గన్నోజి రమాదేవి
- ఎన్నిక పాల్గొన్న సీఐటీయూ నాయకులు పిప్పల్ల శివశంకర్ గుమ్మడి కురుమయ్య




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30) : మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన పథకం మండల నూతన కమిటీని 16 మందితో ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గుమ్మడి కురుమయ్య అధ్యక్షురాలుగా కాలూరి మంజుల, ప్రధాన కార్యదర్శిగా గన్నోజి రమాదేవి, సహాయ కార్యదర్శి నాగమణి, ఉపాధ్యక్షులుగా అంజమ్మ, భాగ్యమ్మ, కోశాధికారి పద్మమ్మ లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశం సందర్భంగా సిఐటియు నాయకులు పిప్పళ్ళ శివశంకర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18వేల రూపాయలు ఇవ్వాలని, వంట సామాగ్రి, సిలిండరు ప్రభుత్వ పంపిణీ చేయాలని, మెనూ చార్జీలను మార్కెట్ ధరలకు అనుగుణంగా పెంచాలని, పాఠశాలల వద్ద వంట షెడ్లను నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమలత, అంజమ్మ, యాదమ్మ, శ్రీశైలమ్మ, సబియా బేగం, కమరాభి, ప్రమీల, పద్మమ్మ పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి పూజ సేవ సన్నిధిలో భిక్షపతి చారి

## మీర్ పేట్ కార్పొరేషన్ నంది హిల్స్ హిందూ ఉత్సవ సమితి




బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 30):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ హిందూ ఉత్సవ సమితి గణనాథుని పూజా సేవ సన్నిధిలో మీర్ పెట్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ద్యాసని తిరుపతి రెడ్డి వారి బృందము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుడి పూజా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి హిందూ ఉత్సవ సమితి సభ్యులు చారినీ శాలువాతో ఘనంగా సన్మానించి, ఆ గణనాథుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ... హిందూ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన ఆ విగ్నేశ్వరుడి సేవలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ఆ గణనాథుని ఆశీస్సులు మీర్ పెట్ కార్పొరేషన్ ప్రజలందరి పైన ఉండాలని వారందరూ సుఖశాంతులతో,ఆనందంగా, ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నారు.బిక్షపతి చారి తో పాటు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ద్యాసాన్ని తిరుపతి రెడ్డి, మన్యం రవీందర్ రెడ్డి, లిక్కీ కృష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్యాం సుందర్ రావు,మురళీ చారి, శ్రీనివాస్ రెడ్డి, నంది హిల్స్ కాలనీ వాసులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సలహాలు ఉంటే ఇవ్వాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో

**ఎంపీడీవో విశ్వ ప్రసాద్**

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30): ముసాయిదా ఓటర్ల జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న, సలహాలు సూచనలను తెలపాలని ఎంపీడీవో విశ్వప్రసాద్ పలు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామా పంచాయతీ కార్యాలయాలలో వద్ద ఓటర్ జాబితాలను ప్రచురణ చేశారు. అందులో ఎలాంటి అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని సూచించారు. అందులో భాగంగా శనివారం తాం దూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో విశ్వ ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిజెపి, టిఆర్ఎస్, ఎంఐఎం, సిపిఎం వివిధ పార్టీల నాయ కులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... తాండూరు మండల పరిధిలోని



33 గ్రామ పంచాయితీలకు సంబంధిం చిన ఓటర్ ముసాయిదా లిస్టును గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో ఎలాంటి అభ్యంతరాలు చేర్పులు మార్పులు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే సూచనలు ఉంటే తెలపాలని కోరారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి అలియా సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నే నాగ ప్ప, బిజెపి నాయకులు శ్రీహరి, నారాయణరెడ్డి, గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు అందరు సహాకరించాలి

**యస్.ఐ రహూఫ్,వార్డెన్ తుల్జారాంగౌడ్.**

**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు30)** బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ భాద్యతగా వ్యవరించి సహాకరించాలనీ మర్పల్లి మండల యస్.ఐ రహూఫ్,వార్డెన్ తుల్జారాంగౌడ్‌లు పేర్కోన్నారు.మర్పల్లి మండలంలోని రావులపల్లి గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవంసందర్బంగా ప్రజలతో అవగహన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్బంగావారు మాట్లాడుతూ బాల్యవివాహాల వలన బాలికలు శారీకంగా మానసికంగా తొందరగా కృంగిపోతారనీ 20లో 60 లా అనారోగ్యంతో కుంగిపోతారనీ వారన్నారు. నేడుప్రభూత్వం బాలికలకు అనేక పథకాలు పెడుతుందనీ వాటిని సద్వినియేగం చేసుకుని ఉన్నత చదువులు చదివితే జీవితంలో రానిస్తారనీ పెద్దలు తమ పిల్లలపట్ల కొంతజాగ్రత్తగా వ్యవరిసే తచాలు వారు జీవితంలో ముందుకు పోతారనీ వారు సూచించారు. 18 ఏండ్ల లోపు పిల్లకు బాల్య వివాహాలు చెయ్యడం చట్రీత నేరమనీ వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలులు జరుగుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలనీ మాధవరెడ్డి తెలిపారు. ఎవ్వరైనా వరకట్నం వేధింపులకు గురి చేస్తే వారిపై కఠన చర్యలున్నాయనీ ప్రజలు వాటిని సద్వినియేగంచేసుకోవాలనీ ఆయన తెలిపారు. ఈకార్యకరమంలో పంచాయతీ కార్యదర్ధీ కార్తిక్‌గ్రామప్రజలు యువకులు పాల్గోన్నారు.



బాల్య వివాహాల పై అవగహన కల్పిస్తున్న యస్.ఐ

# అన్ని దానాలోకెల్ల అన్నదానం గొప్పది

**- పోచారం మున్సిపల్ మాజీ ఛైర్మన్**

**బోయపల్లి కొండల్ రెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30) :** అన్ని దానాలకన్న అన్న ధానం గొప్పదని పోచారం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలో శివ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణనాధుని శనివారం దర్శించుకొని అనంతరం అన్న దాన కార్యక్రమంలో ప్రారంభించారు.

ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో పేదల ఆకలి తీర్చే విధంగా అసోసియేషన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు చిన్న నరసింహ గౌడ్, బోయవల్లి సత్తిరెడ్డి, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, సూర్య యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, మున్సిపాలిటీ నాయకులు అబ్బవతిని నర్సింహా, తౌర్య నాయక్,



సామల సందీప్ రెడ్డి, శివ యూత్ సభ్యులు లక్ష్మణ్ యాదవ్, కనకేష్, సూర్య రాథోడ్, గోపాల క్రిష్ణ, సాయి కుమార్, రాజు, రవి రాథోడ్, రవీందర్ నాయక్, వినోద్, దిగంబర్, నర్సింగ్, శ్రీను, భాస్కర్, విగ్నేష్, మహేందర్, చింటూ, డేవిడ్, వెంకట్, ఆకాష్, కరణ్, సత్యనారాయణ, విజయ్, రాజా, సుమన్, రాకేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమన సభలో దోమ బీఆరెస్ నాయకులు

**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30)**: పరిగి జిల్లా పరిషత్ పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాలు గా పనిచేసిన బుద్ధుల కృష్ణరెడ్డి పదవి విరమణ సభకు అలాగే ఎస్ వి ఎస్ గార్డెన్ లో జరిగిన విజయ్ బాబు రిటర్మెంట్ సభకు దోమ మండల బీఆరెస్ నాయకులు దోమ మండల సర్పంచ్ సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ హాజరై కృష్ణ రెడ్డి సేవలను కొనియాడారు జిల్లా రేషన్ డిలర్ల సంగం అధ్యక్షులు సురేందర్ రెడ్డి లిక్కర్ వ్యాపారి బుద్ధుల విష్ణు వెర్దన్ రెడ్డి లు పాల్గొని శాలువతో సన్మానం చేసారు.



# కలెక్టరేట్ వినాయకుడి పూజలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్.....



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 30):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

ఆదివారం కలెక్టరేట్ గణేశుడి నిమజ్జనం చేయుచున్న సందర్భంగా గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాదాలను ఉద్యోగులకు వడ్డించారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**కుల్కచర్ల ఎంపిడిఓ రామకృష్ణ నాయక్**



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (ఆగస్టు30):** స్థానిక సంస్థల ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలని కుల్కచర్ల ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ విజ్ఞప్తి చేశారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్టు, ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ...ఇప్పటికే ఓటరు జాబితా ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, చనిపోయిన వారి ఓట్లు, దొంగ ఓట్లు తొలగించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఒక వార్డులోని ఓటు మరో వార్డులో ఉంటే వాటిని వెంటనే తెలియజేయాలన్నారు. వార్డులు వారీగా, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా షెడ్యూల్ పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సారా శ్రీనివాస్, వంశీధర్ రెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితాపై

# రాజకీయ నేతలతో సమావేశం



కొడంగల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 30): కొడంగల్ ఎంపీడీవో ఉషశ్రీ శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితాపై వివిధ పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటరు జాబితాలో అభ్యంతరాలపై సలహాలు, సూచనలు కోరారు. కొడంగల్ మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో 222 వార్డులు ఉండగా మొత్తం 32,205 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీవో జైపాల్‌రెడ్డి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, వివిధ పార్టీల నాయకులు నందారం ప్రశాంత్, సత్యనారాయణరెడ్డి, ఇందనూర్ బషీర్, నవాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమంలో సేవాదళ్ కీలక పాత్ర పోషించింది

### ఇందిరామ రాజ్యంలో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్





ఆమనగల్లు, (ఆగస్టు 30) క్విట్ ఇండియా ఉద్యమంలో సేవాదళ్ కీలక పాత్ర పోషించిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ తీవ్ర అన్యాయానికి గురైందని ఇక్కడి ప్రజల బలిదానాలు ఆకాంక్షలను గుర్తించి నీళ్లు నిధులు నియామకాల పేరిట జరిగిన ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని రెండు తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ చేతిలో పెడితే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని గుర్తు చేశారు. పదేళ్లలో బిడ్డ, కొడుకు, అల్లుడు చేతిలో తెలంగాణ నలిగిపోయిందని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒక్క జాతీయ ప్రాజెక్టు తెచ్చుకోలేదని ,కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమైందన్నారు. తెలంగాణ బడ్జెట్లో మిగులు బడ్జెట్ గా ఉన్న పదేళ్లలో రాష్ట్రాన్ని కెసిఆర్ ఎనిమిది లక్షల కోట్ల అప్పుచేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు కేసిఆర్ హాజరై ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇచ్చి తన గౌరవాన్ని కాపాడుకొని రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఇప్పటివరకు అసెంబ్లీ సమావేశాలకు రాకుండా జీతం తీసుకుంటూ ప్రజాస్వామ్యాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. తీసుకుంటున్న జీతానికి పని చేసి చూపించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్యం విషయంలో ముందుకు సాగుతున్నారని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతు ప్రజా పాలన అందిస్తున్నారని ఆయన తెలిపారు. గత 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, ప్రస్తుతం రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారని నిరంతర ప్రక్రియగ ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సన్న బియ్యం ఇస్తూ నిరుపేదల కడుపు నింపుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందన్నారు. 1923లో హిందుస్థాన్ సేవాదలుగా ప్రారంభమై స్వాతంత్రం కు ముందు బ్రిటిష్ వాళ్ళతో అనేక పోరాటాలు చేసిన సేవాదళ్ కార్యకర్తలను గుర్తించు కోవాలన్నారు. సేవాదళ్ కు మొట్టమొదటి అధ్యక్షుడిగా నెహ్రూ గాంధీ అయ్యారని సేవాదళ్ అధ్యక్షుడే భారతదేశానికి తొలి ప్రధాని అయ్యాడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు 1925లో సేవాదళ్ తో కలిసి పనిచేసిన ఆర్ఎస్ఎస్ విభేదించి ఆర్ఎస్ఎస్ సంస్థగా రూపాంతరం చెందిందని వివరించారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో పిసిసి రాష్ట్ర కార్యవర్గం లాగానే ,సేవాదళ్ పేరిట రాష్ట్రం నుండి జిల్లా బూత్ లెవెల్ వరకు కార్యవర్గం ఉంటుందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో సేవాదళ్ కీలకపాత్ర పోషించిందన్నారు. పదేళ్లలో కెసిఆర్ చేసిన అవినీతిని రేవంత్ ప్రభుత్వం బయటపెడుతుందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులో కర్త, క్రియ కేసీఆర్ అని లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయనీ ఆరోపణలు చేశారు. కెసిఆర్ పార్టీ స్థాపించినఅతి అతి తక్కువ కాలంలోని నె దేశంలోనే ధనిక పార్టీగా పేరు సంపాదించారని, బాండ్ల రూపకంగా 14 లక్షల కోట్ల ఫండ్ జమ చేసుకున్నారని సేవాదళ్ అధ్యక్షుడు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చెంచు సేవా సమితి రాష్ట్ర నాయకులు మంగ్లీరాములు, గుర్రం కేశవులు కానుగుల దశరథం , మా నయ్య,దాస్, సురేందర్, మల్లేష్, సురేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంమండల విద్యాధికారి పాండు





ఆమనగల్లు, మేజర్ న్యూస్, (ఆగస్టు 30) : దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మండల విద్యాధికారి పాండు అన్నారు. శనివారం మండలంలోని గౌరారం ప్రాథమిక పాఠశాలలో దాతల సమిష్ఠి దాతృత్వంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని ఎంఈఓ పాండు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, గ్రామాలలో ని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపేందుకు యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు, శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు . ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారి, ఉపాధ్యాయులు విధ్యాకర్,వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు మల్లేశ్, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము, శృతిలయ కల్చర్ అధ్యక్షుడు చిత్తరంజన్, అదేవిధంగా డిజిటల్ తరగతి గది ఏర్పాటుకు దాతల వివరాలను వెల్లడించారు. ఎన్ అర్ ఐ కోట్ల సాయిబాబా , సీతారామ్, వెంకట్ రెడ్డి, పవన్ కల్యాణ్ లు రూ, 10 వేల చొప్పున అందజేయగా. పాండు గౌడ్ రూ.5, వేలు, న్యాలపట్ల నరేందర్ రెడ్డి రూ.15, వేలను పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు ఆయన వివరించారు.

# రైతులు పంటల వివరాలను నమోదు చేసుకోవాలి :ఏ డి ఏ శోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 30) : రైతులు వేసిన పంటల వివరాల నమోదు చేసుకోవాలని ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకులు శోభారాణి అన్నారు. వ్యవసాయ శాఖ ఆమనగల్లు డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల, మాడుగుల, తలకొండపల్లి మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు తేదీ 1.9.2025 నుండి 31.10.2025 వరకు గ్రామాలలో సర్వే నెంబర్ల వారీగా రైతుల పొలాలను సందర్శించి రైతులు వేసిన పంటలను నమోదు చేయడం జరుగుతుందనీ ఆమె వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంటల ఆధారంగానే, ప్రభుత్వ పంటల కొనుగోలు కేంద్రాలు, రైతుల వద్దనుండి పంటలను కొనుగోలు చేయడం తో పాటు, రైతు భరోసా లాంటి ఇతర ప్రభుత్వ పథకాలకు ఈ పంట వివరాలను అనుసంధానించడం జరుగుతుందని ఆమె సూచించారు. రైతులు ఆమనగల్లు డివిజన్ లోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి రైతులు వేసిన పంటల సాగు వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

# పారిశుధ్ధ్య కార్మికుల మండల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షురాలుగాబేగరి యాదమ్మ కార్యదర్శిగా బొర్ర జంగయ్య ఎంపిక
- హాజరైన సిఐటియు జిల్లానాయకులు పిప్పళ్ళ శివశంకర్



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఆగస్టు 30) : మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో సిఐటియు నాయకులు గుమ్మడి కురుమయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీని 18 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా బేగరి యాదమ్మ, ప్రధాన కార్యదర్శిగా బొర్ర జంగయ్య, సహాయ కార్యదర్శి గా రవణీల, ఉపాధ్యక్షులుగా చెన్నయ్య, జంగయ్య, కోశాధికారిగా నరసింహలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటీయూ నాయకులు గుమ్మడి కురుమయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు లేకుండా ప్రతినెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని తెలిపారు. అనంతరం వివిధ సమస్యల మీద స్థానిక ఎంపీఓ శ్రీకాంత్కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు, లాలయ్య, నవీన్, లక్ష్మమ్మ, అలివేల, జంగయ్య, సౌందర్య, చెన్నమ్మ, పాండు, లలితమ్మ, నరసమ్మ, పరమేశు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెం మండల కేంద్రములోనీ శివాజీ నగర్ గణేశ్ ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి పూజలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు:30): ఈ రోజు చౌదరి గూడెం లో నీ శివాజీ నగర్ గణేశ్ ఉత్సవా కమిటీ ఏర్పాటు చేసిన విఘ్నాలను తొలగించే ఆ గణనాథుని కి ఘనంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు గణనాథుని కి పూజలు చేశారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణము సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణము చేశారు. 8:30 గంటలకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమములో మండల, పురప్రముకులు, వివిధ బజన మండలి భక్తులు ఆయా యువ జన సంఘాల సభ్యులు, ఆయా గణేశ్ మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# రైతులకీ వెంటనే యూరియాను అందించాలి

### రైతుల ఉసురు పోసుకోవొద్దు




బాలాపూర్ మేజర్ న్యూస్ (ఆగస్టు 30): రైతు లందరికీ వెంటనే యూరి యాను అందిం చాలని ఒక రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కలు ముక్కలు చేసుకుని పంట సాగు చేపడితే సమయానికి యూరియా బస్తాలు దొరకక కళ్ల ముందే పంటలు పాడవుతుంటే రోజులు నెలలు గడుస్తున్న అన్న దాతలకు యూరియా అందటం లేదు అంటూ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకుని ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోకుండా సమస్యను పరిష్కరించి వీలైనంత త్వరగా రైతులకు యూరియా అందేలా చూడాలినీ పలువురు రైతులతో పాటు సన్నీ రాపాక సామాజిక వేత్త, ఫౌండర్ - చైర్మన్ అక్షిత ఫౌండేషన్ కోరారు.

## శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం....

### పాల్గొన్న నాయకులు



తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 30 ):తాండూరు మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో వినాయక సభ నిర్వహించారు. అందులో భాగంగా శనివారం హనుమాన్ మందిర్ సమీపంలో వెలిసిన శ్రీ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగప్ప, వికారాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి ,రామచంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శకుంతల దేశ్ పాండే,రాసనం మల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజు, గూడెం శీను, పాండురంగారెడ్డి, బసంత్ రెడ్డి, పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

## చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్ సింగ్



**ధారూర్,మేజర్ న్యూస్ (ఆగస్టు 30):**
మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్ హెచ్చరించారు.యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందని అందులో రాష్ట్ర ప్రభుత్వం ఏం తప్పు ఉందని అన్నారు. ఫర్టిలైజర్ ను ఎవరు సరఫరా చేస్తారో తెలియనిదే ఎమ్మెల్యే అయ్యారని మండిపడ్డారు. గెలుస్తుంద జడ్పిటిసి స్థానాలు కచ్చితం. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిచంద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గఫార్, లాల్ మహ్మద్, అమర్ పటేల్, బుజ్జయ్య గౌడ్, మున్నూరు సోమరం మాజీ ఎంపిటిసి రవి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్, జాకీర్, పాండు నాయక్, వెంకటేశం, నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్.

**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (ఆగస్టు30) :**ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్‌లో వినాయక పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలన్నారు.

## బిగ్ బాస్‌కు ఎంపికైన సయ్యద్ షాకిమ్

### ఘన సన్మానం చేసిన సోని అసోసియేట్స్ వ్యవస్థాపకుడు ఎండి గఫూర్



**వికారాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు 30)**: బిగ్ బాస్ టాప్ 15 గ్రూపుకు చేరిన సయ్యద్ షాకిమ్ ను ఘనంగా సన్మానించామని సోని అసోసియేట్స్ వ్యవస్థాపకుడు మహమ్మద్ గఫూర్ అన్నారు. బిగ్ బాస్ ప్రి ప్రైమరీ పోటీలలో నెగ్గేందుకు వికారాబాద్ ప్రాంత ప్రజలు సయ్యద్ షాకిమ్ కు సహకరించి అత్యధికంగా ఓటింగ్ చేశారని తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల ఒర్డీఓ కార్యాలయానికి ఎదురుగా ఉన్న సోని అసోసియేట్స్ దుకాణం వ్యవస్థాపకుడు మహమ్మద్ గఫూర్ ఆధ్వర్యంలో మీడియా సమక్షంలో సయ్యద్ షాకీమ్ కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## కొడంగల్ నూతన తహసీల్దార్‌గా దీపక్ శ్యామ్సన్




కొడంగల్ తహసీల్దార్
దీపక్ శ్యామ్సన్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 30): కొడంగల్ మండల నూతన తహసీల్దార్‌గా దీపక్ శ్యామ్సన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొడంగల్ తహసీల్దార్‌గా పని చేసిన బీ.విజయ్‌కుమార్ పూడూరు మండల తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గతంలో పూడూరు మండల తహసీల్దార్‌గా, కలెక్టరేట్‌లో వివిధ విభాగాల్లో సూపరిండెంట్‌గా పని చేసిన దీపక్ శ్యామ్సన్ శనివారం నూతన తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్‌ను కార్యాలయ సిబ్బంది శాలువా, పూలమాలలతో సన్మానించారు.

### ఆటిజం సెంటర్స్, వృద్ధాశ్రమాలకు

# అనుమతి తప్పనిసరి

### : సంక్షేమ అధికారి శారద

### నూతన నిర్వాహకులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సూచన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు, 30):**

జిల్లాలో ఆటిజం సెంటర్స్ మరియు వృద్ధాశ్రమాలను నిర్వహించేందుకు అనుమతి తప్పనిసరి అని జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద పేర్కొన్నారు. నూతనంగా ఆటిజం సెంటర్స్ లేదా వృద్ధాశ్రమాలను ప్రారంభించదలచిన నిర్వాహకులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అనుమతి తీసుకోకుండా నిర్వహించే కేంద్రాలపై నియమాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా కఠిన చర్యలు తీసుకోబడతా యని శారద హెచ్చరించారు.

వివరాల కోసం జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యా లయం (జి-1), ఐడిఓసి, కలెక్టరేట్ కాంప్లెక్స్, అంతాయిపల్లి గ్రామం, షామీర్పేట్ మండలంలో సంప్రదించవచ్చని సంక్షేమ అధికారిణి శారద తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 30)**: దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికిచెందిన దోమ మలయ్య శుక్రవారం రాత్రి మరణించారు. బోంపల్లి గ్రామ బీజేపీ నాయకులు ఈ విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులకు కు ధైర్యం చెప్పి ఓదార్చి ఆర్థిక సాయం 5000 రూపాయలు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాంసాహారం విక్రయించే దుకాణ దారులు శుభ్రతను పాటించాలి

### ● ఎంపీఓ భాస్కర్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీఓ భాస్కర్ గౌడ్.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఆగస్టు30):**
మాంసాహారాలు విక్రయించే దుకాణ యజమానులు శుభ్రతను పాటించి విక్రయించాలని ఎంపీఓ, కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మాంసాహారం విక్రయించే యజమానులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కుళ్లిపోయిన మాంసాన్ని, ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన మాంసాన్ని విక్రయించొద్దన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఊరు బయట వెయ్యాలన్నారు. ప్రతి దుకాణం దగ్గర చికెన్, మటన్ ధర పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నిబంధనలో ఉల్లంఘిస్తే చట్టం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీ సాయి నగర్ కాలనీ ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

### ముఖ్య అతిధిగా పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



**మేడిపల్లి, మేజర్ న్యూస్( ఆగస్టు 30 ):**వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు గణనాథుని మూడవ రోజు పూజా కార్యక్రమంలో భాగంగా భాస్కర్ రావు హేమలత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదలు స్వీకరించారు.